# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## పేదింటి ఆడపడుచులకు సిఎం రేవంత్ రెడ్డి పెద్దన్న



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**కళ్యాణ లక్ష్మి, షాదీమూరక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి**

**గద్వాల,నవంబరు 22 ప్రభాతవార్త :** పేదింటి ఆడపడుచులకు సిఎం రేవంత్ రెడ్డి పెద్దన్న అని గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు.గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన ..కళ్యాణి లక్ష్మి/ షాదీమూరక్ చెక్కులను ఎమ్మెల్యే శుక్రవారం పంపిణీ చేశారు.ధరూర్ మండలానికి సంబంధించిన చెందిన 64మంది ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి/ షాదీమూరక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ పంపిణి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడపడుచుల కోసం సీఎం రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి పథకం పెళ్లిళ్ల కు కానుకగా లక్ష 1 116 రూపాయలను అందించడం జరుగుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కుల పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కొందరు కళ్యాణ లక్ష్మి చెక్కులు రావు అని ప్రజలకు అపోహ కల్పిస్తున్నారని,అలాంటివి ఏమీ లేవు ప్రతి ఒక్కరు కళ్యాణ లక్ష్మి చెక్కులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ప్రతి ఒక్క మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి ,షాదీమూరక్ చెక్కులను అందిస్తామని అన్నారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కొరకు అధికార పార్టీలోని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో, భవిష్యత్తులో సీఎం సహకారంతో గతంలో గద్వాలను ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నాము భవిష్యత్తులో కూడా అదేవిధంగా మరింత అభివృద్ధి – మిగతా4లో..

## బిసిలకు జీవనోపాధి చూపించాలి

**బీసీ కమిషన్ సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 22, ప్రభాతవార్త:** బిసిలకు జీవనాధారం చూపించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. శుక్రవారం తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో ఐడిఓసి , జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఏర్పాటు చేసిన బహిరంగ విచారణ సమావేశానికి ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 3 కోట్ల మంది దాకా ఓటర్లు ఉన్నారని, ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య 5లక్షలకు మించకుండా ఉంటుంది అని, ఎటు చూసినా 2 3వరకు మాత్రమే ఉద్యోగాలు వస్తాయని, కాబట్టి ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, ప్రైవేటు రంగంలో ఉపాధి అవకాశాలు, విద్యా అవకాశాలు ఎక్కువగా కల్పించి అనేక కోట్ల మంది బిసి సోదరులకు జీవనాధారం చూపించాల్సిన బాధ్యతను ప్రభుత్వానికి మీ ద్వారా బలంగా తెలియజేయాలని కోరారు. గతంలో మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా కేంద్రంగా ఉండడం చేత,ఈ నగరంతో ఉన్న అనుబంధం తోటి వివిధ ప్రాంతాల నుంచి బాలికలు చదువు నిమిత్తం ఇక్కడికి వస్తున్నారని, ఇప్పటి వరకు నేను కూడా చాలా హాస్టల్స్ సందర్శించిన సందర్భంలో అక్కడ చాలా ఇబ్బందులు ఉన్నాయని, కాబట్టి బాలికల కోసం మరికొన్ని హాస్టల్స్ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి మీ ద్వారా నివేదిక ఇవ్వాలని, అలాగే మహబూబ్ నగర్ లో బాలికల కోసం ఇప్పటి వరకు కేవలం ఒక్కటే డిగ్రీ కళాశాల ఉందని, ఇంకా రెండు డిగ్రీ కళాశాల ఆవశ్యకత ఉందని, ఈ మధ్యనే ఐటిఐ లను (అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు) ఏటిసి సెంటర్లు గా మార్చుకోవడం జరిగిందని, అక్కడ చదివే విద్యార్థులకు స్టైఫండ్ ను కనీసం 5000/ రూపాయలను ఇస్తే పేద విద్యార్థులకు సహాయం చేసి వారికి మేలు చేసినట్లు అవుతుందని ఆయన తెలిపారు. అలాగే బిసిలకు జనాభా ప్రాతిపదికన నిధులను విధిగా కేటాయించి వారివారి అభివృద్ధికి ఖర్చులు చేయాలని ప్రభుత్వానికి బలంగా మీ ద్వారా తెలియజేయాలని కమిషన్ సభ్యులను ఆయన కోరారు.

## మెస్ కమిటీని ఏర్పాటు చేయాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నవంబరు 22 ప్రభాతవార్త :** ప్రతి సంక్షేమ హాస్టళ్లు, కే.జి.బి.వి.లు, మోడల్ స్కూళ్లలో విద్యార్థులకు భోజనం కలుషితం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో సంక్షేమ శాఖల అధికారులు,విద్యా శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఆశ్రమ పాఠశాలలు, కే.జి.బి.వి లు, వసతి గృహాల్లో మధ్యాహ్న భోజనంలో కలుషిత ఆహారం తిని పిల్లలు అస్వస్థతకు గురయ్యారు అనే వార్తలు వస్తున్నాయని, వనపర్తి జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిని నివారించేందుకు కొన్ని నిర్దిష్ట ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి వసతి గృహంలో, విద్యాలయాల్లో స్టాక్ రిసిప్ట్ రిజిస్టరు, రోజు వారీగా స్టాక్ ఇచ్చే రిజిస్టర్లు ఖచ్చితంగా పెట్టాలని ఆదేశించారు. అన్నిచోట్లా ఒక ఫుడ్ సూపర్వైజర్ ను, విద్యార్థులతో మెస్ కమిటీని ఏర్పాటు చేసి ఆహార పదార్థాల బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఆహార పదార్థాల నాణ్యత వినియోగం గడువు ఉందా లేదా చూసుకోవాలని సూచించారు. వంట చేసే వారు శుభ్రంగా సబ్బుతో చేతులు కడుక్కొని వంట ప్రారంభించాలని ,అదేవిధంగా పిల్లలు తినే ముందు వారి చేతులు, ప్లేటు శుభ్రంగా కడుక్కునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం వంట చేసే పని మనుషులకు వైడల్ రక్త పరీక్షలు చేయించాలని ఆదేశించారు. సంక్షేమ శాఖల అధికారులు , ప్రత్యేక అధికారులు తమ తమ పరిధిలోని కే.జి.బి.వి లు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, మోడల్ స్కూల్ సందర్శించి ఏమైనా సమస్యలు ఉంటె వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారులు, మండల విద్యా అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు, ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మధ్యాహ్న భోజనం
## అందజేసిన ఎమ్మెల్యే, అడిషనల్ కలెక్టర్



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్

**మాగనూరు, నవంబరు 22 ప్రభాతవార్త:** మాగనూరు మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించడంలో భాగంగా మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటిశ్రీహరి, జిల్లా అడిషనల్ కలెక్టర్ బెంజ్ శాలం ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్నభోజనం అందించడం జరిగింది. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడానికి కొన్ని వేల కోట్లను నియమించడం జరిగింది ఇందులో భాగంగా బుధవారం, గురువారం జరిగినటువంటి సంఘటనలలో విద్యార్థులకు అస్వస్థతకు గురినటువంటి విషయాన్ని వివరిస్తూ ఈరోజు వారి ఆరోగ్యపరిస్థితి పూర్తిగా నిలకడగా ఉందని తల్లిదండ్రులు,విద్యార్థులు ఎవరుకూడా భయపడాల్సిన అవసరం లేదని తప్పకుండా ఇకముందు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చర్యలు తీసుకుంటామని గతంలో జరిగినటువంటి సంఘటనలపై కూడా పూర్తిగా నివేదిక తయారుచేసి ఎవరైతే తప్పు చేశారో తప్పకుండా చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని అలాగే విద్యార్థులు ఎమ్మెల్యేను వేడుకుంటూ తమ ఉపాధ్యాయులు ఎలాంటి తప్పు చేయలేదంటు తిరిగి విధుల్లోకి తీసుకొని రావాలని వారిపై వేసినటువంటి సస్పెండ్ – మిగతా4లో..

# వినతులు, సూచనలు ప్రభుత్వానికి నివేదిస్తాం

- రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్
- ఉమ్మడి పాలమూరులో బీసీల స్థితిగతులు, వెనకబాటుతనంపై అధ్యయనం
- హాజరైన ఎమ్మెల్యేలు యెన్నం, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి





మాట్లాడుతున్న చైర్మన్ నిరంజన్

**మహబూబ్‌నగర్‌బ్యూరో, నవంబరు 22, ప్రభాతవార్త;** తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణలో వివిధ బి.సి. సంఘాలు,వ్యక్తులు, మైనార్టీ వర్గాల నుండి స్వీకరించిన వినతులు, అభిప్రాయాలు, సూచనలు ప్రభుత్వానికి నివేదించనున్నట్లు రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. శుక్రవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన స్థితిగతులు, వెనుకబాటుతనం, వారికి కల్పించాల్సిన అవకాశాలు తదితర అంశాలపై అధ్యయనం నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ బహిరంగ విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా వివిధ కుల సంఘాలు, వ్యక్తులు, సంస్థలతో విజ్ఞాపనాలను స్వీకరించిన అనంతరం తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపి శెట్టి నిరంజన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన ఉమ్మడి జిల్లాకు చెందిన బి.సి. సంఘాలు, వ్యక్తుల నుంచి 135వరకు వినతులు అఫిడవిట్ రిజిష్టర్ చేసుకొన్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుందన్నారు. జంట నగరాలు తప్ప మిగతా జిల్లాల్లో 85 నుండి 90 శాతం సర్వే పూర్తి అయిందన్నారు. నిన్నటి వరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మహబూబ్ నగర్ లో 94 శాతం,వనపర్తి జిల్లాలో 88 శాతం, నాగర్ కర్నూల్ జిల్లాలో 84.2 శాతం,జోగులాంబ గద్వాల లో 94 శాతం,నారాయణ పేటలో 92.5 శాతం పూర్తి అయిందని తెలిపారు.ఓటర్ జాబితా ప్రకారం కాకుండా ఇంటింటికీ వెళ్లి సమగ్ర వివరాలు ప్రశ్నావళి రూపంలో సేకరించడం జరుగుతుందని అన్నారు.సేకరించిన సమాచారం ప్రశ్నావళి ఫారంలు భద్రపరచడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా తప్పుడు సమాచారం నమోదు చేస్తే కఠిన చర్యలు తీసుకొంటామని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన బహిరంగ విచారణలో అనేక వినతులు వచ్చాయన్నారు. మహబూబ్‌నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి,జోగులాంబ గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ చైర్మన్ ఒబే దుల్లా కొత్వాల్,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత,జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహా రెడ్డి తదితరులు వచ్చి కూడా వారి అభిప్రాయాలు సూచనలు చేశారనీ తెలిపారు. మహబూబ్ నగర్ శాసన సభ్యులు మహబూబ్ నగర్‌కు దూర ప్రాంతాల నుండి విద్యార్థులు వస్తారని,వారికి ఉన్నత చదువులకు హైద్రాబాద్ వెళ్లకుండా హాస్టల్ సౌకర్యం కల్పించాలని,ఒకటే బాలికల హాస్టల్ ఉంది ఇంకా రెండు హాస్టల్‌లు ఏర్పాటు చేయాలని కోరారని, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. మేదర కులస్తులు చట్ట ప్రకారం వెదురు వృత్తిలో ఉన్న వారికి 2000 వెదురు కర్రలు అంద చేయాలని సూచించారని తెలిపారు.రాష్ట్రంలో 900 ఉర్దూ టీచర్ పోస్టు లు ఖాళీగా ఉన్నాయి భర్తీ చేయాలని,గతంలో సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లులు పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని,ఇందులో అత్యధికంగా బి.సి.సర్పంచ్‌లు ఉన్నారని, మైనార్టీలకు ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నవని, బి.సి లకు ప్రత్యేకంగా మెడికల్,ఇంజినీరింగ్ కళాశాలలు కావాలని,ఈ.డబ్లూ.ఎస్ రిజర్వేషన్ లుపై తీవ్ర వ్యతిరేకత తెలిపారని,సమీక్షించాలని ప్రభుత్వానికి సిఫారసు చేయాలని సూచించారని తెలిపారు. జాంద్ర కులం వారు చేనేత వృత్తి చేస్తారని,మేర సంఘం మేర పేరుతో గుర్తించాలని,బి.సి.ఈ గ్రూప్‌లో సయ్యద్,పఠాన్ వారిని కలపాలని,బి.సి.బిలో ఉన్న దూదేకుల వారిని మైనార్టీ గ్రూప్‌లో చేర్చాలని,.బి.సి.లకు దామాషా ప్రకారం రిజర్వేషన్‌లు కల్పించాలని, ఉప్పర సంఘం ప్రభుత్వ కాంట్రాక్ట్‌లలో 15శాతం కేటాయించాలని,బి.సి.లపై –మిగతా4లో..



హాజరైన నాయకులు, అధికారులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఒబే దుల్లా కొత్వాల

## విద్యార్థులకు నాణ్యతతో కూడిన
## భోజనాన్ని అందించాలి:కలెక్టర్



భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

**నారాయణపేట టౌన్, నవంబరు 22 ప్రభాతవార్త :** పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన అల్పాహారం, భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం ఆమె జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్దగల కస్తూర్బా పాఠశాల, బాలికల గురుకుల పాఠశాలతో పాటు సింగారం మలుపుదారిలోని దామరగిద్ద బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో వసతి గృహాలకు సరఫరా చేసే బియ్యాన్ని పరిశీలించి, బాగా లేకపోతే తిరిగి పంపించాలని సూచించారు. అల్పాహారం మధ్యాహ్న, రాత్రి భోజనానికి తీసుకువచ్చే గుడ్లు, కూరగాయలు, ఇతర నిత్యావసర సరుకుల నాణ్యతను ఒకటికి రెండుసార్లు పరిశీలించిన తర్వాతే వాటిని వంటకు వినియోగించాలని తెలిపారు. వసతి గృహాలలో మెస్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, కేర్ టేకర్లు అల్పాహారం, భోజనాన్ని ముందుగా రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. ఇకపై ప్రతి పాఠశాల, వసతి గృహాలలో అల్పాహారం, భోజనం, పాలు, పండ్లను పరిశీలించేందుకు అక్కడి స్టాఫ్‌ను నియమించి, పూర్తి బాధ్యతను వారికి అప్పగించాలన్నారు. ఇప్పటినుంచి ఉపాధ్యాయుల పేర్లతో కూడిన డ్యూటీచార్ట్‌ను తయారుచేసి, మోను బోర్డు మాదిరిగా పాఠశాలలు, వసతిగృహాలలో డ్యూటీ చార్ట్‌ను ఏర్పాటుచేసి ఏ రోజుకా రోజు పర్యవేక్షించాలన్నారు. అలాగే వంట ఏజెన్సీ నిర్వాకులు సైతం పరిశుభ్రతను పాటించాలన్నారు. కస్తూర్బా పాఠశాలలో కలెక్టర్ కొద్దిగా అన్నం తిని నాణ్యతను స్వయంగా పరిశీలించారు. గురుకుల పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ను ఎందుకు ఏర్పాటు చేయలేదని అక్కడి ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ను ప్రశ్నించారు. ఎమ్మెల్యే నిధులతో ఆర్వోప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రిన్సిపల్ కలెక్టర్ కు తెలిపారు. మెస్ లో భోజనం చేస్తున్న విద్యార్థులతో మధ్యాహ్న భోజనం ఎలా ఉందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సింగారం వద్ద గల బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్ అక్కడ కూడా డ్యూటీ చార్ట్ ను ఏర్పాటుచేసి ఏ రోజు ఏ ఏ టీచర్ అల్పాహారం, భోజనాన్ని పరిశీలిస్తారని విషయాన్ని తెలుపుతూ డ్యూటీ చార్ట్ ను పెట్టి, రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఉదయం వచ్చే పాల నుంచి మొదలుకొని రాత్రి భోజనం వరకు ఎవరెవరు భోజనాన్ని పరిశీలిస్తున్నారనే విషయాన్ని ముందుగానే తెలపాలని చెప్పారు. మాగనూర్ లాంటి ఘటన పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ పద్మ నలిని, వసతి గృహాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



పాఠశాల సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

## నేడు కురుమూర్తికి డికే అరుణ రాక

**దేవరకద్ర,నవంబరు 22 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గంలోని కురుమూర్తి బ్రహ్మోత్సవాలకు శనివారం బిజెపి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికే అరుణమ్మ హాజరవుతున్నట్లు ఆ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆ రోజు సాయంత్రం 4లకు డికే అరుణమ్మ స్వామి వారిని దర్శించుకొంటారని తెలిపారు.యంపీ వెంట మహబూబ్‌నగర్ పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి,పార్టీ జిల్లాఅధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు హాజరవుతారని తెలిపారు. కావున ఈకార్యక్రమానికి దేవరకద్రనియోజకవర్గంలోని పార్టీ బూత్ అధ్యక్షులు,గ్రామ,మండల పదాధికారులు, మండలపార్టీ అధ్యక్షులు, నాయకులు,అధికసంఖ్యలో హాజరుకావాలని ప్రశాంత్‌రెడ్డి కోరారు.

## స్థానిక ఎన్నికల్లో
## కాంగ్రెస్ జెండా ఎగురాలె:ఎమ్మెల్యే

**- మెండె నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో**

**100 మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లోకి**



పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 22, ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో ప్రతి ఎలక్షన్లలో కూడా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలనీ, పాత కొత్త అనే తేడా లేకుండా అందరిని కూడా కలుపుకొని గ్రామంలో అందర్నీ కూడా ఏకతాటిపైకి తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన మెండె నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చిన్న దర్పల్లి, లచ్చిరాం తాండా నుంచి శుక్రవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా పెద్దలందరూ కూడా ఈ చేరిక కార్యక్రమానికి వచ్చారంటే నాగరాజు గారి మీద వారికున్న నమ్మకాన్ని తెలియజేస్తుందని ఆయన చెప్పారు.రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేయాల్సిన అవసరం ఉందని వాటన్నిటిని కూడా పూర్తి చేసుకోవాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందని ఆయన స్పష్టం చేశారు . కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ అమలు చేసిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు సిలిండర్ అందిస్తున్నామని, త్వరలో అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, వృద్ధులకు వికలాంగులకు అందరికీ పెన్షన్లు అందిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఎన్ పి వెంకటేష్, కౌన్సిలర్ లతా శ్రీ లక్ష్మణ్ నాయక్, శాంతన్న యాదవ్, గడ్డ తిరుపతయ్య, రమేష్ యాదవ్, లక్ష్మణ్ నాయక్, లింగం నాయక్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్ పాల్గొన్నారు.

# దారి మళ్లిన వరి ధాన్యం లారీ.!



వరి కొనుగోలును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

**బిజినేపల్లి, నవంబరు 22 ప్రభాతవార్త:** వట్టెం గ్రామంలో రైతుల ద్వారా కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని దారి మళ్లించిన విషయంపై జిల్లా అదనపు కలెక్టర్ సీతారాంతోపాటు సంబంధిత శాఖ అధికారులు శుక్రవారం విచారణ చేపట్టారు. వట్టెం గ్రామంలో ఐకెపి సెంటర్ ద్వారా ఈనెల 18వ తేదీన ఐదుగురు రైతులకు చెందిన 800 బస్తాలు మొత్తం 320 క్వింటాళ్ల వరి ధాన్యం బస్తాలను ఆన్లైన్ ద్వారా గుడిపల్లిలోని సీతా రామాంజనేయ రైస్ మిల్లుకు పంపించేందుకు ఎంపిక చేసి ట్రక్ షీట్ ఎపి 04 టివి 0985 వాహనంలో పంపించారు. కాగా వాహనాన్ని మాత్రం రహస్యంగా బ్లాక్ లిస్టులో ఉన్న రైస్ మిల్ కు తరలించి సంబంధిత అధికారులను బురిడీ కొట్టించే ప్రయత్నం చేశారు. విషయం కాస్త బయటకు పొక్కడంతో దారి మళ్లిన వడ్లలారిని తిరిగి గురువారం సంబంధిత రైస్ మిల్ కు చేర్చారు. దీంతో అధికారులు గ్రామంలోని ఐకెపి సెంటర్ వద్ద వడ్ల కొనుగోలు పరిశీలించి వరి ధాన్యాన్ని దారి మళ్లించిన ఐకెపి ఉద్యోగికి షోకాస్ నోటీసు ఇవ్వనున్నట్లు జెసి తెలిపారు. రైతుల వద్ద కొనుగోలు చేసే ధాన్యం విషయంలో ఎక్కడ జాప్యం జరగవద్దని వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి రెండో గ్రామ సంఘం కు వడ్ల కొనుగోలు బాధ్యతలను అప్పగిస్తున్నట్లు చెప్పారు. కొనుగోలుకు సంబంధించి తరుగు విషయంలో రైతులను ఎక్కడ ఇబ్బంది పెట్టొద్దని బస్తా తూకాన్ని తీసివేసి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని ప్రభుత్వ కొనుగోలు సెంటర్లో ధాన్యాన్ని అమ్మి సన్నాలకు ఐదువందల రూపాయల బోనస్ పొందాలని జెసి సూచించారు.రైతులు ఎవరు కూడా ఈ విషయంలో అధైర్య పడాల్సిన అవసరం లేదని, కొనుగోలు జరిపిన 48 గంటల్లోపే నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని చెప్పారు.కొనుగోలు ప్రక్రియను గురించి అక్కడ విధుల్లో ఉన్న అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు.రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాటలు చెప్పే దళారులకు అమ్మి రైతులు ఎవరు కూడా మోసపోవద్దని సూచించారు.రైతులు తమకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక అధికారులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను జెసి ఆదేశించారు.కొనుగోలు జరిపిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు చేరేలా చర్యలు చేపట్టాలని ఇకపై దాన్యం సరఫరా చేసే వాహనాలకు జియో ట్రాకింగ్ ఏర్పాటు చేయనట్లు వివరించారు.ముందస్తుగానే గన్ని బ్యాగులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు సృష్టించే ప్రయత్నం చేస్తే క్రిమినల్ చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. జెసి వెంట జడ్పీ సీఈవో దేవా, డి ఆర్ డి ఓ ఓబులేషు అడిషనల్ డిఆర్ఓ లక్ష్మీనారాయణ ఆర్డిఓ సురేష్ డీఎస్ఓ శ్రీనివాస్ తహసిల్దార్ శ్రీరాములు డీపీఎంలు సుధాకర్ అరుణ నరసింహులు ఏపీఎం రజిత తదితరులు ఉన్నారు.

## విచారణ చేపట్టిన జిల్లా అధికారులు
## ఐకెపి ఉద్యోగికి షోకాస్ నోటీస్
## ఇకపై వాహనాలకు జియో ట్రాకింగ్

# అటవీశాఖ కౌన్సిల్ మెంబర్‌కు ఘన సన్మానం

**ఆత్మకూరు నవంబరు 22 ప్రభాతవార్త :** తెలంగాణ అటవీ శాఖ అభివృద్ధి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులైన ప్రముఖ న్యాయవాది విజయభాస్కర్ రెడ్డిని శుక్రవారం రోజు ఆత్మకూరు పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్ సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాకు సాధ్యం కానీ అటవీ శాఖ అభివృద్ధి కోసం హైకోర్టు తరపున స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులైన న్యాయ వాది విజయభాస్కర్ రెడ్డి ఆత్మకూరు పట్టణానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాల్సిందిగా అభిలాషించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లాకు సాధ్యం కానీ అటవీ శాఖ అభివృద్ధి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులయి ఉమ్మడి జిల్లాలో అటవీ పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు రామకృష్ణ గడ్డమీద శ్రీనివాసులు, ఖానాపురం మాజీ సర్పంచ్ సుజాత తిరుపతయ్య కాంగ్రెస్ నాయకులు నామాల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించాలి



కొనుగోలు కేంద్రాన్ని సందర్శిస్తున్న ఎఐకెపిఎస్ నాయకులు

**మక్తల్‌టౌన్, నవంబరు22 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు వరికి రూ500/రూపాయలు బోనస్ చెల్లించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఎఐపికెయస్) జిల్లా అధ్యక్షులు భగవంతు డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఎఐపికెయస్) ఆధ్వర్యంలో మక్తల్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్రంలో 63.53కోట్లలో వరి సాగు చేస్తున్నారన్నారు. వరి పండించిన రైతులకు పంట పెట్టుబడికింద 30వేలు ఖర్చు అవుతుందన్నారు. స్వామినాథన్ సిఫారసుల ప్రకారము క్వింటాలుకు వరి రూ.5000 నిర్ణయించి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించినట్లు వరికి బోనస్ కింద రూ.500రూపాయలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు యస్ కిరణ్ , ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి , జిల్లా నాయకులు వెంకటేష్ ,పంచదేవ్ పహాడ్ రాజు,పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిబి కేసులను ముందుగానే గుర్తించాలి



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి,డాక్టర్ శ్రీనివాసులు

**వనపర్తి క్రైమ్ నవంబరు 22 ప్రభాతవార్త :** టిబి అనుమానిత కేసులను ముందుగానే గుర్తించేలా చూడటానికి పరీక్ష రోగ నిర్ధారణ ప్రక్రియలను బలోపేతం చేయడానికి దృష్టి సారించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఇంటిగ్రేటెడ్ పీడియాట్రిక్ టిబి ఎసిఎఫ్ ప్లానింగ్ కమ్ ట్రైనింగ్ నిర్వహించారు. జిల్లా వైద్య,ఆరోగ్యశాఖతో కలిసి టిబి అలర్ట్ ఇండియా నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ పీడియాట్రిక్ టిబి,టెక్నాలజీ ఎనేబుల్డ్‌యాక్టివ్ కేస్ ఫైండింగ్ (ఎసిఎఫ్) ప్లానింగ్ కమ్ శిక్షణ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్ సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ టిబి ప్రధానంగా ఎసిఎఫ్ శిబిరాలను మెరుగుపరచడానికి, పరీక్ష రోగ నిర్ధారణ ప్రక్రియలను బలోపేతం చేయాలన్నారు. అనంతరం వైద్య కళాశాల ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్, పల్మనాలజిస్ట్, పీడియాట్రిషియన్, మైక్రోబయాలజిస్ట్, పాథాలజిస్ట్, ఎన్సిడి పిఒ, డాక్టర్ వంశీ కృష్ణ, డాక్టర్ మారుతి నందన్, ఎన్టిఈపి సిబ్బంది, లైన్ డిపార్ట్మెంట్ ప్రతినిధులు, టిబి, అలెర్ట్ టీమ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలసుబ్రమన్యం, స్టేట్ టెక్నికల్ మేనేజర్ హెబ్సిభ, స్టేట్ స్పెషలిస్ట్ రాజేందర్, వనపర్తి జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ వినోద్ ఆశా నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సెషన్ బహుళవిభాగాల సహకారం, కమ్యూనిటీస్థాయి సమర్థవంతమైన టిబి కేసులను గుర్తించడం నిర్వహణ కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. జిల్లాలో క్షయ నిర్మూలనను ముందుకు తీసుకెళ్లడానికి సహకరించాలని కోరారు.

# అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తూ చేసుకోండి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి**

**గద్వాల, నవంబరు 22 ప్రభాతవార్త :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జోగులాంబ గద్వాల్ లో స్టెనో/టైపిస్ట్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి, చైర్మన్,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టెనో /టైపిస్ట్ 1 (జనరల్),రికార్డ్ అసిస్టెంట్ 1 పోస్ట్ (జనరల్)డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా భర్తీకి అభ్యర్థులు దరఖాస్తులు రిజిస్టర్డ్ పోస్ట్ లేదా కూరియర్ ద్వారా ఈ నెల 28 సాయంత్రం 5 గంటలలోగా చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,న్యాయ సేవా సదన్, జిల్లా కోర్టు ప్రాంగణం జోగులాంబ గద్వాల్ జిల్లా కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తులపై స్టెనోగ్రాఫర్,రికార్డు అసిస్టెంట్ పోస్టుకు దరఖాస్తు అని స్పష్టంగా రాయాలన్నారు. స్టెనోగ్రాఫర్/టైపిస్టు పోస్టుకు అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఆర్ట్స్, సైన్స్, కామర్స్ లేదా న్యాయశాస్త్రంలో డిగ్రీ సాధించాలన్నారు. అలాగే, టైపింగ్, షార్ట్‌హ్యాండ్ (120)లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలాని అన్నారు. రికార్డు అసిస్టెంట్ పోస్టుకు 10వ తరగతి లేదా దానితో సమానమైన విద్యార్హత అవసరమని అన్నారు. దీంతోపాటు ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.800,ఎస్సీ,ఎస్టీలు రూ.400 డీడీ రూపంలో ది సెక్రటరీ, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, జోగులాంబ గద్వాల్ పేరున చెల్లించి డీడీ జతపర్చాలని పేర్కొన్నారు. రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఓరల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయనున్నట్లు, వివరాలకు వెబ్‌సైట్ సంప్రదించాలని తెలిపారు.

# శ్రీకృష్ణ ఆలయ కామన్ హాల్‌కు నిధులు ఇవ్వండి

**రాజ్యసభ సభ్యున్ని కోరిన యాదవ సభ్యులు**



రాజ్యసభ సభ్యుని కలిసిన యాదవ కమిటీ సభ్యులు

**కొత్తకోట నవంబరు 22 ప్రభాతవార్త :** శ్రీకృష్ణ ఆలయ పరిధిలో నిర్మితమవుతున్న కామన్ హాల్ నిధుల ఇవ్వాలని కొత్తకోట యాదవ సంఘం సభ్యులు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ను కోరారు. శుక్రవారం హైదరాబాద్ ఆయన ఛాంబర్లో కొత్తకోట ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా శాలువాతోసన్మానించారు. అనంతరం కొత్తకోటలో అత్యాధునికంగా ముస్తాబావుతున్న శ్రీకృష్ణ దేవాలయానికి కామన్ హాల్ కావాలని దానికి నిధులు ఇవ్వాలని కోరారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అందుకు రాజ్యసభ సభ్యునికి యాదవ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ ఎం బాలకొండ యాదవ్, మాజీ పట్టణ అధ్యక్షులు సాయిల్ యాదవ్, మండల నాయకుడు సాయిరాం యాదవ్, మాజీ కురుమూర్తి దేవస్థానం పాలకమండల సభ్యులు శంకర్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు రాముల యాదవ్, మందపురం లక్ష్మయ్య యాదవ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ దేశ్ పెంటన్న యాదవ్, బాలరాజు యాదవ్, మన్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పాఠశాల, కళాశాలలో ఈవ్ టీజింగ్ పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తాం: ఎస్సై**



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**అమరచింత నవంబరు 22 ప్రభాతవార్త :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే పాఠశాల, కళాశాలలో తోటి విద్యార్థులను ఇవ్ టీజింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై, సురేష్ అన్నారు. శుక్రవారం అమరచింత మండలంలోని పామిరెడ్డి పల్లె శివారులోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో అపరిచిత వ్యక్తులు ఆధార్ కార్డు నెంబర్ బ్యాంక్ అకౌంట్ ఓటిపి అడిగితే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. అలాగే సెల్ ఫోనులో వస్తున్న ఫేక్ పోస్ట్‌లను ఆన్ చేయకుండా ఉండాలని ఫేక్ పోస్ట్ ల వల్ల మోసపోతున్నారన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే సంబంధిత కుటుంబాల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా ఉండాలని ఆయన కోరారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఆయన అన్నారు. విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించి కస్తూర్బా పాఠశాలలో పరిశుభ్రత పాటించాలని ఆయన సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# దళారుల చేతిలో రైతులు మోసపోవద్దు

## ఉప్పరిపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ



ఉప్పరి పల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల, నవంబరు 22 ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పరిపల్లి గ్రామంలో మండల మహిళా సమైక్య, గ్రామ ఐక్య సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఉదయం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోస పో కూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దని రైతులు ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం అందిస్తున్న బోనస్ అందుకోవాలని సూచించారు. సన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించిన రైతులకు 48 గంటల్లో రైతుల ఖాతాలో బోనస్ కింద 500 చొప్పున ఖాతాలో జమ చేయడం జరుగుతుందని సూచించారు. దేశంలో ఎక్కడ చేయని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది అన్నారు. నల్లమల వాసి అచ్చంపేట ప్రాంత ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు సంక్షేమ పట్ల అహర్నిశలు కృషి చేస్తున్నారని, రైతులు కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులకు సహకరించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతటి రజిత మల్లేష్,తహసీల్దార్ కేశవ్, ఎంపిడిఓ మోహన్ లాల్, మండల వ్యవసాయ అధికారి రమేష్, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, ఐకెపి ఎపిఎం సైదులు,మాజీ సర్పంచులు అనంత ఇంద్రసేనారెడ్డి, సీనియర్ న్యాయవాది, కంసానిపల్లి మాజీ సర్పంచ్ కార్నె లక్ష్మీ నారాయణ, గోవర్ధన్ రావు , మాజీ వైస్ ఎంపిపి కాల్వ గోవర్ధన్ రెడ్డి, నర్సింహారెడ్డి, రాజీ రెడ్డి, అల్వాల్ గౌడ్, గోపాల్ రెడ్డి, ఐకెపి గ్రామ ఐక్య సంఘం అధ్యక్షురాలు స్వాతి, కార్యదర్శి పద్మ, కోశాధికారి షకీనా , ఐకెపి సిబ్బంది జైహిందు, అనంతయ్య,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలంపూర్‌కు ప్రభుత్వ ఐటిఐ, ఏటీసీ సెంటర్‌ను మంజూరు చేయాలి

## ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీనాయకులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

**ఇటిక్యాల, నవంబరు 22 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి చిట్ట చివరన ఉన్న అలంపూర్ నియోజకవర్గానికి ప్రభుత్వ ఐటిఐ కళాశాల. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేయాలని నియోజకవర్గానికి వీటి మంజూరు కోసం ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి. అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు దృష్టి పెట్టి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి మంజూరు చేయించి యువతను ఆదుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం అలంపూర్ లోని హరిత హోటల్ లో విలేకరుల సమావేశం లో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రామచంద్రరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రథమ వార్షికోత్సవాలకు సిద్ధమవుతున్న సందర్భంగా గత 11 నెలల కాలంలో సుమారు 15 ప్రభుత్వ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్. మరియు ప్రభుత్వ ఐటిఐ వృత్తి విద్యా కళాశాలలను రాష్ట్రంలో వివిధ నియోజకవర్గాలకు మంజూరు చేయటం జరిగిందని గత నెలలో హుజూర్ నగర్. మధిర నియోజకవర్గాలకు అంతేకాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటనకు ముందు వేములవాడ నియోజకవర్గానికి ప్రభుత్వ ఐటిఐ,ఏటీసీ వృత్తి విద్య కళాశాలను ముఖ్యమంత్రి మంజూరు చేశారని గుర్తు చేశారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో దక్షిణాన చిట్టచివరి నియోజకవర్గం అయిన అలంపూర్ నియోజకవర్గానికి ప్రభుత్వ ఐటిఐ. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ వృత్తి విద్య కళాశాల అవసరం లేదా అని ఇక్కడ ప్రజలకు. యువతకు వృత్తివిద్య కళాశాల ఏర్పాటు కావడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడం ఇష్టం లేదా అని ఇక్కడి ఎమ్మెల్సీ. ఎమ్మెల్యే మరియు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి ని అడగడం లేదా అని ప్రశ్నించారు. అలంపూర్ నియోజకవర్గానికి సంబంధించి అవసరమైన విద్యాసంస్థలు ఏర్పాటుపై నిర్లక్ష్య ధోరణితో ఉన్నారని ఇక్కడి ప్రజలకు వారి పిల్లలకు విద్య అవసరం ఉండదా అని ఇక్కడ ప్రజలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారా అని మండిపడ్డారు. ఇప్పటికైనా ఆలంపూర్ నియోజకవర్గంలో ఉన్న మండలాల్లో అవసరమైన విద్యాసంస్థల ఏర్పాటుకై ముఖ్యమంత్రి ని కలిసి మంజూరు చేయించాలని లేని పక్షంలో బిజెపి పార్టీ పరంగా తీవ్ర ఆందోళన లు చేస్తామని జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం ఉపా అధ్యక్షులు రాజశేఖర్ శర్మ, జిల్లా అధికార ప్రతినిధి ఈశ్వర్, నాగేశ్వర్ రెడ్డి, నాగ మల్లయ్య, జగన్ మోహన్ రెడ్డి, వినీత్, సుధాకర్ యాదవ్, మధుర వాణి, రంగస్వామి, లక్ష్మణ్, రాము నాయుడు, దానరెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ముందుకు సాగండి : ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

**మక్తల్, నవంబరు 22 ప్రభాతవార్త:** త్వరలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని మీరట్ పట్టణంలో జరిగే 43వ జాతీయస్థాయి జూనియర్స్ ఖో ఖో పోటీల్లో గెలుపే లక్ష్యంగా తెలంగాణ జట్లు ముందుకు సాగాలని, క్రీడా స్ఫూర్తితో రాణించి మంచి ఫలితాలను రాబట్టాలని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ మండలంలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గత పది రోజులుగా తెలంగాణ రాష్ట్ర బాల బాలికల ఖోఖో జట్ల శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా శుక్రవారం ఆయన క్రీడాకారులతో ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే తెలంగాణ జట్ల క్రీడాకారులకు మారుమూల గ్రామమైన కర్ని లో శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం గర్వకారణం అని అన్నారు. మక్తల్ ప్రాంతంలో ఎందరో నైపుణ్యం గల క్రీడాకారులు ఉన్నారని, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి జాతీయ స్థాయిలో రాణించేందుకు తగిన ప్రోత్సాహం అందిస్తానని ఆయన అన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే నలభై మంది క్రీడాకారులకు దాదాపు రూ. 80 వేల విలువగల స్పోర్ట్స్ కిట్లను ఆయన సొంత ఖర్చుతో సమకూర్చి అందజేశారు. కార్యక్రమంలో బి గణేష్ కుమార్, కోళ్ల వెంకటేష్, కట్ట సురేష్, ఖో ఖో అసోసియేషన్ ప్రతినిధులు కృష్ణమూర్తి, విలియం, బి. గోపాలం, జిహెచ్ఎం వెంకటయ్య గౌడ్, కోచ్లు రంజిత్, సతీష్, ఉపాధ్యాయులు ఎల్లప్ప, నరేష్, శిరీష, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# స్విట్స్‌లో ముగిసిన జాబ్‌మేళ

**- ఉద్యోగాలు సాధించిన 70 మంది విద్యార్థులు**

**- హాజరైన 12 కంపెనీల ప్రతినిధులు**



విద్యార్థులను ఇంటర్యూలు చేస్తున్న కంపెనీల హెచ్‌ఆర్‌లు

**దేవరకద్ర,నవంబరు 22 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం చౌదర్‌పల్లి స్విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళ శుక్రవారం ముగిసింది. దాదాపు రెండు రోజుల పాటు కళాశాలలో ఈ జాబ్ మేళ నిర్వహించారు. దాదాపు 12 కంపెనీలు ఈ జాబ్‌మేళ పాల్గొన్నాయి. కళాశాలలో చదివిన బిటెక్,యంబీఏ,బి.ఫార్మసి చదువుతున్న విద్యార్థులు ఈ జాబ్‌మేళాలో అర్హత సాధించారు. దాదాపు 70 మంది విద్యార్థులను ఆయాకంపెనీల హెచ్‌ఆర్‌లు ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కళాశాల డీన్ డాక్టర్ కే.సుధాకర్ మాట్లాడుతూ జాబ్ మేళ విజయవంతం కావడం చాలా సంతోషకర విషయమన్నారు. ఇలాంటి జాబ్ మేళ కార్యక్రమాలను ఇక ముందు కూడ నిర్వహిస్తామన్నారు. జాబ్‌మేళాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే కళాశాల ప్రిన్స్‌పాల్ పి.సుధాకర్ మాట్లాడుతూ కళాశాలలో నిర్వహించిన ఈ జాబ్‌మేళ ద్వారా చాలా మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి దాదాపు వారం రోజుల పాటు కృషి చేసిన హమ్మద్ తౌసిఫ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కళాశాల యాజమాన్యానికి కూడ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం కన్వీనర్ శ్వేత,కళాశాల కమిటీ అధ్యక్షుడు బాలీశ్వర్,ఉపాధ్యక్షుడు,లక్ష్మీకాంత్‌రెడ్డి,కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,కోశాధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘ సభ్యులకు లోన్ బీమా ప్రమాద బీమా

## గోపాల్ దీన్నె గ్రామంలో బొట్టుపెట్టి సంఘంలో చేరాలని మహిళలకు ఆహ్వానం



గోపాల్ దీన్నె గ్రామంలో కొత్తగా మహిళా సంఘం లో సభ్యులుగా చేరాలని బొట్టుపెట్టి ఆహ్వానిస్తున్న గ్రామ సంఘం లీడర్లు

**ఇటిక్యాల నవంబరు 22 ప్రభాతవార్త:** మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్నవారికి కొత్తగా చేరే మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ప్రయోజనాలు కల్పించనుందని 18 ఏళ్ల నిండి ఉన్న మహిళలు ఇప్పటివరకు మహిళా సంఘంలో సభ్యులుగా లేనివారు కొత్తగా చేరాలని 10 మందితో కలిపి సంఘం ఏర్పాటు చేసుకుంటే అలాంటి వారికి ప్రభుత్వం నుండి 2 లక్షల బీమా. 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించిందని ఐకెపి సి.సి.ఈదన్న మహిళలకు వివరించారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని గోపాల్ దీన్నె గ్రామంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సంఘం కార్యదర్శి గోవిందమ్మ, చిట్టెమ్మ, సీ.సీ. ఈదన్న, వివో ఏ రంగస్వామి తదితరులు కలిసి గ్రామంలో ఇప్పటివరకు మహిళా సంఘంలో లేని మహిళలను గుర్తించి వారి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి కొత్తగా మహిళా సంఘంలో సభ్యులుగా చేరి ప్రభుత్వం అందించే ప్రయోజనాలను పొందవచ్చని వివరించారు. మహిళా సంఘాలకు ప్రభుత్వం స్వయం ఉపాధి కింద ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ల పెంపకం, క్యాంటీన్లు, ఎంటర్‌ప్రైజెస్ తదితర వ్యాపార రంగాలను బ్యాంకు లోన్ల ద్వారా ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొంది కుటుంబాన్ని పోషించుకోవచ్చని మహిళలకు అవగాహన కల్పించారు. నెల క్రితం గ్రామంలో మహిళలు సంఘం లో లేని వారిని కొత్తగా 3 సంఘాలుగా ఏర్పాటు చేశామని గ్రామంలో మరో 2 కొత్త మహిళ సంఘాలు అయ్యే అవకాశం ఉందని సి.సి. ఈదన్న తెలిపారు.

# దివ్యాంగులకు ఆటల పోటీలు ప్రారంభించిన అదనపు కలెక్టర్



దివ్యాంగులకు ఆటల పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ నర్సింగరావు

**గద్వాల, నవంబరు 22 ప్రభాతవార్త :** డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో దివ్యాంగులకు రన్నింగ్, ఫుట్ బాల్, క్యారమ్స్, చెస్, ట్రై సైకిల్స్ వంటి క్రీడల పోటీలు నిర్వహించడం జరిగిందని ఇట్టి ఆటల పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నరసింగ రావు జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. క్రీడలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వెనుకబాటు తనానికి ఎవరు గురికాకుండా వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించి సమాజంలో వారికంటూ ఒక సుస్థిరమైన ప్రత్యేక స్థానం కల్పిస్తూ, వారిని చైతన్య వంతులు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. వైకల్యం ఉన్న వ్యక్తులు సరికొత్త ఆవిష్కరణలు రికార్డులు సృష్టించగలిగారని ఇంకా సృష్టిస్తున్నారు, కావున వారికి కావాల్సింది మేమున్నాం అనే భరోసా ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, డివైఎస్ఓ ఆనంద్, దివ్యాంగుల సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నా రు.

# శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు

**రూ.22.78 లక్షలు హుండీ ఆదాయం**

**చిన్నచింతకుంట,నవంబరు22 ప్రభాతవార్త:** కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లా నలుమూలల నుంచే కాకుండా పట్టణ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం స్వామివారిని దర్శించుకున్న అనంతరం మొక్కుల రూపేనా స్వామి వారి హుండీలో వేసిన నగదును శుక్రవారం లెక్కించారు. ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ఆలయ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సమక్షంలో హుండీ లో వేసిన నగదును లెక్కించగా రూ.22 లక్షల 78 వేల 896 ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు. ఈనెల 12న మొదటి హుండీ ని లెక్కించగా 25 లక్షల 54 వేల 895 రావడం జరిగింది. ఈ రెండు హుండీల నగదును కలపగా రూ.48 లక్షల 33 వేల 791 ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు భాస్కరాచారి, భారతమ్మ, కమలాకర్ ,శ్రీధర్ రెడ్డి, ఉంద్యాల శేఖర్, గోపాల్ చక్రవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బాదం వెంకటేశ్వర్లు ,రాములు, భక్తులు వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,ఆలయ అర్చకులు నంబి వెంకటయ్య, సత్యనారాయణ వీరితోపాటు మహిళా సేవకులు పాల్గొన్నారు.

# చెకుముఖి పోటీలలో పెబ్బేర్ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**పెబ్బేరు నవంబరు 22 ప్రభాతవార్త :** పెబ్బేర్ పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీలలో మోడల్ స్కూల్ పెబ్బేర్ విద్యార్థులు, జానకిరామ్,సాయిహర్షిత,ధ్యాన్ అద్విత్ పాల్గొని మండలంలో మొదటి స్థానంలో నిలిచారు విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్,అధ్యాపకులు విజయలక్ష్మి, మంగమ్మ,మోసిన్ ,గంగాధర్,నర్సింహులు,వేణుగోపాల్ సుమిత్ర,హఫీజ్ ,కమలాకర్ ,అంజనీదేవి వారిని అభినందించారు.

# పెబ్బేరు అభివృద్ధికి కోసం కమిషనర్‌ను కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్



**పెబ్బేరు నవంబరు 22 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ కమిషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్సెస్ అధికారిని టీ.కే శ్రీదేవి ఐఎఎస్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పెబ్బేరు పట్టణ పరిధిలో నెలకొన్న పలు సమస్యల, అభివృద్ధి పనుల పైన వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా టీ.కే శ్రీదేవి. (ఐఎఎస్) సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా సంబంధిత అధికారులకు సంప్రదించి పట్టణ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఇంగ్లీష్ ఒలింపియాడ్ పరీక్ష నిర్వహణ

**ఉప్పునుంతల,నవంబరు22 ప్రభాతవార్త:** విద్యార్థులకు యూనిఫైడ్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ పరీక్ష నిర్వహణ అచ్చంపేట పట్టణంలోని ఆక్స్ఫర్డ్ మోడల్ స్కూల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఆక్స్ ఫర్డ్ స్కూల్‌లో 3నుంచి పదవతరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్న విద్యార్థులకు పాఠశాల ఆవరణలో యూనిఫైడ్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ఒలంపియాడ్ పరీక్ష నిర్వహించడం జరిగిందని ఆపాఠశాల హెడ్మాస్టర్ ఎన్ని గంటి శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ ఎన్నిగంటి శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు కాంపిటీటివ్ పరీక్షలపై అవగాహన పెంచేందుకు ఇలాంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# తిమ్మాపురం పెద్ద చెరువులో చేప పిల్లలను వదిలిన అధికారులు

**ఇటిక్యాల, నవంబరు 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిమ్మాపురం పెద్ద చెరువులో శుక్రవారం జిల్లా మత్స్యశాఖ అధికారి షకీలాభాను. ఎంపీడీవో మహమ్మద్ హజార్ మొహిద్దిన్30 వేల చేపపిల్లలను చెరువులో వదిలారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నారాయణ నాయుడు, మత్స శాఖా సొసైటీ సభ్యులు, మత్స్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 25న ఉపకార వేతనాలపై సమీక్ష సమావేశం

**నారాయణపేట టౌన్,నవంబరు 22 ప్రభాతవార్త:** షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు 202425సం.గాను జిల్లాలోని వివిధ కళాశాలలలో విద్యనభ్యసిస్తున్న వారికి ప్రభుత్వం చెల్లించే ఉపకార వేతనాలకోసం ప్రభుత్వ ఆదేశాల మేరకుమొదటి దశలో డెమోగ్రాఫిక్ మ్యాపింగ్, రెండోదశలో బయోమెట్రిక్ అథెంటికేషన్ ఉంటుంది. మూడోదశలో దరఖాస్తు పూర్తి చేయాలి. డి స్కాలర్స్ కాలేజీ అనుబంధ హాస్టళ్ళ విద్యార్థులు సైతం ఇదే తరహాలో పూర్తి చేయాల్సి ఉంటుంది డెమోగ్రాఫిక్ అథెంటికేషన్, కోసం విద్యార్థి ఆధార్ లోని పేరు, పదోతరగతి ధృవీకరణ పత్రం లో పేరు సరిపోవాలి. టెన్త్ క్లాస్ హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేది, ఉత్తీర్ణత సాధించినఏడాది, రెగ్యులర్/ప్రైవేట్ వివరాలు నమోదు చేయాలి.విద్యార్థి పేరు,తండ్రి పేరు, పుట్టిన తేది కనిపిస్తాయి, స్టూడెంట్ జెండర్, కులం, ఉపకులం ఆధార్ నంబర్ మొబైల్ నంబర్ చదువుతున్న యూనివర్సిటీ / బోర్డ్, కళాశాల పేరు, ఊరు, నమోదు చేసి సబ్మిట్ చేయాలి అనతరం డెమో గ్రాఫిక్ ధృవీకరణ ఫెయిల్ ఐతే దాని ప్రకారం ఆధార్‌లో మార్పులు చేసి ధృవీకరించుకున్న దరఖాస్తు నంబర్ వస్తుంది. తర్వాత రెండో దశకు ఆ వివరాలతో మీ సేవ కేంద్రానికి వెళ్లి బయో మెట్రిక్ పూర్తైన తర్వాత విద్యార్థి వివరాలు ఈపాస్‌వెబ్సైట్ లో ధరఖాస్తులు అప్లోడ్ తదితర అంశాలపై సమీక్ష సమావేశం తేది. 25.11.2024 సోమవారం నాడు ఉదయం 11:00 గంటలకు జిల్లా కేంద్రం లోని చిట్టెం నర్సి రెడ్డి మెమోరియల్ డిగ్రీకళాశాలలో సమీక్ష సమావేశం ఉంటుందని ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథులుగా గౌరవ జిల్లా కలెక్టర్ మేడం హాజరవున్నారని, కావునా జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రభుత్వ గుర్తింపు పొందినజూనియర్ మరియుడిగ్రీ కళాశాలల ప్రధానాచార్యులతో సమీక్షసమావేశం నిర్వహించడం జరుగుతుందని ఇట్టి సమావేశానికి వివిధ కళాశాలల ప్రధానాచార్యులు హాజరుకావాలని జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి పత్రికా ప్రకటనలో జిల్లాషెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నారాయణపేట కోరారు.

## నేడు లక్ష్మిపల్లిలో
## ఊరగట్టు ఆది హనుమాన్ దేవాలయం ప్రారంభం

**దేవరకద్ర, నవంబరు 22 ప్రభాతవార్త :** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలో సంకల్పహర విమోచన ఊరగట్టు ఆది హనుమాన్ దేవాలయం ప్రారంభోత్స వ కార్యక్రమాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల25 వరకు దేవాలయం ప్రారంభం సందర్భంగా పలుపూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.ఒరుగంటి మనోహర శర్మసిద్ధాంతి గారి పర్యవేక్షణలో ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమాల మొదటి రోజు స్వామివారి సన్నిధిలో మహాగణపతి పూజా కార్యక్రమంతో దేవాలయ ప్రారంభోత్స వ పూజలకు శ్రీకారం చుట్టనున్నారు. అలాగే పుణ్యాహ వచనము, గోపూజ, కంకణ ధారణల వృత్తిత్వా రుణము, పంచగవ్య ప్రాషనం, యాగశాల ప్రవేశం రక్షాబంధన, దీక్ష ధారణ, మంటప పూజ, సర్వతో భద్ర మండల ఆరాధన, ప్రధాన కళాశాపన, గ్రహమండల ఆరాధన,వాస్తు మండలం ఆరాధన,అభిషేకం తదితర పూజలు నిర్వహించనున్నారు. అలాగే ఈనెల 24న ప్రాతఃకాల పూజ, రుద్ర పారాయణం, మన్యుసూక్త పారాయణం, జపములు, అవాహిత దేవత పూజలు, నిర్వహించనున్నారు. ఈనెల 25న దీక్ష రామాలు, ప్రతిష్ట హోమాలు, సుముహూర్తమున యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, జీవ ధ్వజ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కక్ష జ్వాల, కుష్మాండ మహాదాశీర్వచనం, తీర్థప్రసాద వితరణ, జరగబడును. అలాగే బలి, బలిదానము,పూర్ణాహుతి, మహా మంగళహారతి, కలశ ఉద్వాసన, మార్జన దీక్ష తదితర పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు లక్ష్మీ పల్లి దేవాలయ భక్త కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవాలయ ధ్వజ మరియు విగ్రహ సమర్పకులతో పాటు గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.

## రజకులకు బీమా సౌకర్యం కల్పించాలి

**ఖిల్లాఘణపురం నవంబరు22 ప్రభాతవార్త:** రజక వృత్తిలో ఉన్నవారికి భీమా సౌకర్యం కల్పించాలని రజక సంఘం జిల్లా అధ్యక్షులు విజయకుమార్ అన్నారు. శుక్రవారం ఉమ్మడి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇస్త్రీ చేస్తూ విద్యుత్ షాక్ తో మరణించిన వారికి రెండు లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రమాదవశాత్తు మరణం పొందితే 10 లక్షల రూపాయలు జీవిత భీమా అందించాలన్నారు. రజకులు రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలన్నారు.మున్సిపాలిటీలలో మేజర్ గ్రామపంచాయతీలను ప్రభుత్వం ఏర్పాటు చేసే షాపింగ్ కాంప్లెక్స్‌లలో రజకుల కోసం షాపులను కేటాయించాలన్నారు. బట్టలు ఉతికేటప్పుడు రసాయన పదార్థాలు సబ్బులు ఎక్కువ శాతం మురికి నీళ్లలో ఉండటంతో రజకులు పలు తీవ్ర వ్యాధుల బారిన పడుతున్నారని ప్రభుత్వ పరంగా వారికి వైద్యం చేయించడానికి కృషి చేయాలన్నారు.పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కు అందజేశారు.వినతి పత్రం అందజేసిన వారిలో సురేందర్ సింగారపు కొండయ్య, లక్ష్మయ్య,నర్సిలు ,రాములు పాల్గొన్నారు.

## పక్షవాతానికి గురైన వ్యక్తికి ఆర్థిక సాయం

**పెబ్బేర్ నవంబరు 22 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం వైశాఖపూర్ గ్రామానికి చెందిన డీలర్ బిసన్న పక్షవాతం రావడం వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇబ్బంది తెలుసుకొని వెంటనే స్పందించిన గ్రామస్తుడు న్యాయవాది కావాలి గోవిందు నాయుడు తక్షణమే ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఎమ్మెల్యే ద్వారా కూడా ఆర్థిక సాయం అందిస్తారని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావాలి గోవింద నాయుడు,వెంకటయ్య, బలరాం,జక్కుల ఆంజనేయులు డీలర్ సహదేవుడు,యాదయ్య,శ్రవణ్,జాలివాలా మన్యం,పుట్ట తిరుపతయ్య రామకృష్ణ, నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**వెల్దండ, నవంబరు 22 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా ప్రపంచంలో చేపడుతున్న శాస్త్ర సాంకేతిక విప్లవం ఏమిటి, అది ప్రజల జీవనోపాధిని ఎలా ప్రభావితం చేస్తుంది, 2050 నాటికి మనుషులుఎలా జీవిస్తారు అనే అంశాల పైన వ్యాసరచనపోటీలను విద్యార్థులకు శుక్రవారం నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శనివారం ఆర్ఎస్పి.ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా బహుమతులను ప్రధానం చేస్తామని పోలే అశోక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, పార్టీ నాయకులు భాస్కర్‌తో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

## నెట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**ధన్వాడ, నవంబర్ 22 ప్రభాతవార్త:** ఈనెల 23 నుండి 25 వరకు మహబూబాబాద్ జిల్లాలోని కాల్వాల్లో జరిగే 68వ తెలంగాణ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైక్య 17సంవత్సరాలలోపు బాల బాలికల అంతర్ జిల్లాల నెట్ బాల్ పోటీలకు ఉమ్మడి మహబూబ్నగర్ జట్టు తరఫున పాల్గొనుటకు గాను స్థానిక కొండాపూర్ గిరిజనగురుకులం మినీ స్పోర్ట్స్ అకాడమీలో చదువుతున్న గణేష్, వంశీ చంద్, సిద్ధు, శివకుమార్, కిషోర్, సతీష్‌లు ఎంపికయ్యారని స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ ప్రిన్సిపల్ రాజారాం తెలిపారు వీరి ఎంపికల పట్ల పిడి (కోచ్) డా.రామ్మోహన్ గౌడ్ వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ సాంబయ్య నాయక్ పిఈటి ఆంజనేయులు ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు .

## దేవరకద్రలో వాసవీమాత పల్లకిసేవ

**దేవరకద్ర,నవంబరు22 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగావాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.అమ్మవారికి అభిషేకం నిర్వహించారు.

**ఘనంగా కుంకుమార్చన:** దేవస్థానంలో శ్రీచక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామృతాలతో అమ్మవారికి ప్రత్యేకఅభిషేక పూజ నిర్వహించారు. మహా మంగళహారతి, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## భార్యను వేధించిన కేసులో భర్తకు మూడేళ్లు జైలు శిక్ష

**అమరచింత నవంబరు 22 ప్రభాతవార్త :** భార్యను మానసికంగా శారీరకంగా వేధిస్తున్నారని భార్య ఫిర్యాదు మేరకు భర్తకు మూడేళ్ల శిక్ష విధించిన వివరాలను స్థానిక ఎస్సై సురేష్ శుక్రవారం వెల్లడించారు. అమరచింత పట్టణానికి చెందినబోయ రాధమ్మ తన భర్త బోయ కృష్ణమూర్తి మానసికంగా వేధిస్తున్నారని 2017 సంవత్సరములో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై సత్యనారాయణరెడ్డి,హెడ్ కానిస్టేబుల్ జమీరుద్దీన్ ఇన్వెస్టేషన్ చేసి నిందితులపై చాట్ సీట్ దాఖలు చేశారు. శుక్రవారం ఆత్మకూర్ కోర్ట్ ఇన్చార్జి జడ్జి జానకి నిందితుడు కృష్ణమూర్తికి మూడు సంవత్సరాలు సాధారణ జైలు శిక్ష తోపాటు 2000 జరిమానా విధించినట్లు ఎస్సైసురేష్ తెలిపారు.బాధితుల తరఫున ప్రభుత్వ అడ్వకేట్ అరుణోదయ కుమార్ కేసువాదించి బాధితులకు న్యాయం చేసినందుకుప్రత్యేక ధన్యవాదాలు తెలిపారని ఆయన అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి : కేసు నమోదు

**ఆత్మకూరు నవంబరు 22 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని పరమేశ్వర స్వామి చెరువు కట్ట సమీపంలో గల భిన్నంచర్ల గేటు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తపల్లి గ్రామానికి చెందిన సుల్తాన్ అక్కడికక్కడే మృతి చెందినట్లుగా ఆత్మకూరు ఎస్సై నరేందర్ తెలిపారు. కొత్తపల్లి గ్రామానికి చెందినసుల్తాన్ ఆత్మకూరు మండలంలోని కట్టేపల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఆత్మకూరు నుండి కొత్తకోటకు వెళుతున్న టిప్పర్ అతివేగంగా నడపడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో సుల్తాన్‌తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందగా ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లుగా ఎస్ఐ నరేందర్ విలేకరులకు తెలిపారు.

# జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి

**ప్రాధాన్యత కలిగిన రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేయాలి : నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేటటౌన్, నవంబరు22 ప్రభాతవార్త:** ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ, ఎం.ఎస్.ఎం. ఈ. రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని వీసీ హాల్‌లో ఏర్పాటు చేసిన డిసిసి సమావేశానికి చైర్మన్‌గా జిల్లా కలెక్టర్, కోకన్వీనర్‌గా లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్ వ్యవహరించారు.ఈ సమావేశంలో వార్షిక ప్రణాళికా సంబంధించిన 2024-25 సెప్టెంబర్ తో ముగిసిన త్రైమాసానికి 1359.11 కోట్లతో త్రైమాసిక వృద్ధి ఇది వార్షిక ప్రణాళికలో రూ. 41.59 శాతం,ఎస్.ఎం ఈ సెగ్మెంట్ సంబందించి రూ.96.66 కోట్లతో 38 .41శాతం ప్రగతి, మరియు ప్రాదాన్యత రంగానికి 1211.01 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఎల్ డి.ఎం విజయ్ కుమార్ వెల్లడించారు. అనంతరంజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాదాన్యత రంగాలకు బ్యాంకర్లు అధిక రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే ఋణ మాఫీ పొందిన రైతులకు ఈ నెలాఖరిలోగా రెన్యువల్ ప్రక్రియ పూర్తి చేసి రైతులకు ఋణ మాఫీ లబ్ది చేకూర్చే విధంగా బ్యాంకర్లు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్.బి.ఐ నుంచి బి.పల్లవి, నాబార్డు అధికారి షణ్ముఖ చారి,


మాట్లాడుతున్న నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఎస్.బి.ఐ.ఏజీఎం అనిల్ కుమార్,జిల్లాలోని అన్ని బ్యాంకుల ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొని వివిధ సమస్యలపై చర్చించి తగిన నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో డిఆర్డిఒ మొగులప్ప మాట్లాడుతూ మహిళా శక్తి పథకం కింద క్యాంటీన్లు, ఆర్టీసీ బస్సులు ,సోలార్ ఎనర్జీ వంటి పథకాలను ప్రోత్స హిస్తున్నామని వారికి బ్యాంకర్లు సహకారం అందించాలని కోరారు. జిఎండిఐసీ మహేష్ మాట్లాడుతూ పి.ఎం. విశ్వకర్మ కింద ట్రైనింగ్ తీసుకున్న లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశం లో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ప్రజాసేవకు అంకితం కావాలి

**■ నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట టౌన్, నవంబరు 22 ప్రభాతవార్త:** శాంతి భద్రతలను పరిరక్షిస్తూ పోలీసుల కీర్తి ప్రతిష్టలు పెంపొందించే దిశగా నిరంతరం కృషి చేయాలని, పోలీస్ శాఖలో ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు.ఈ రోజు నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ 9 నెలల శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన ట్రైనీ కానిస్టేబుల్ లను కలిసి వారి యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 78 మందిలో 34 మంది సివిల్ కానిస్టేబుళ్లు,13 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు, 26 మంది సాయుధ ధళ కానిస్టేబుళ్లు, 05 మంది సాయుధ ధళ మహిళా కానిస్టేబుళ్లు, వివిద పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని ఈ రోజు జిల్లాకు రావడం జరిగిందని అన్నారు.అందరు నారాయణపేట జిల్లాకు చెందిన వారు ఉండటంవల్ల జిల్లా అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని, మీరంతా సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం ఉన్న పోలీస్‌శాఖలో చేరి శిక్షణపూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు ఈ రోజు నుండి పోలీస్ శాఖలో పూర్తి భాధ్యతలు నిర్వహించేందుకు నియమించబడ్డారని అన్నారు. పోలీస్ స్టేషన్లో ప్రతి ఒక్కరు అన్ని రకాల డ్యూటీలు చేయవలసి ఉంటుందని ఆయన అన్నారు. అలాగే స్టేషన్లలో తమకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భంగం కలగకుండా ప్రజలతోమంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. పోలీస్ శాఖలు ఒకరు తప్పు చేస్తే అది అందరికీ వర్తిస్తుందని కావున చాలా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సూచించారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. అదే విధంగా అవినీతి ఆరోపణలు లేకుండా, ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు అదరిస్తారని అన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్ళతో కూడుకున్న ఉద్యోగం అని, శారీకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ, ట్రైనింగ్ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు

ఎలాంటి సవాల్లనైనా ఎదుర్కొనగలం అన్నారు. పోలీసు శాఖ అంటేనే క్రమ శిక్షణకు మారుపేరు అని,అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల,ప్రజల మన్ననలుపొందాలని ట్రైనీ కానిస్టేబుల్స్ కు సూచించారు. పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్ల అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలనికోరారు. నేరాల నియంత్రణ, కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసిసమాజం గౌరవించేలా ఉండాలని. పోలీసింగ్ కు ముఖ్యమైనది క్రమశిక్షణ అంతే కాకుండా పోలీస్ అంటేనే త్యాగనిరతి అని మీరు సమాజంలో నేరాలు కట్టడి చేస్తూ సమాజంలో చెడును నిర్మూలిస్తూ సమాజంలో పోలీస్ విధులు నిర్వహిస్తారు కాబట్టి మీరు చేసే ప్రతీ పనిని సమాజంలో ప్రతీ ఒక్కరు గమనిస్తుంటారని అందుకే మీరు మంచి నడవడికతో పోలీసు ప్రతిష్టను పెంపొందించడానికి కృషి చేయాలని ఈ జిల్లాకు తెలంగాణ రాష్ట్రా పోలీసు శాఖకు మంచిపేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి సిఐ రామ్ లాల్, ఆఫీస్ సూపరెంటెంట్ శంకర్ లాల్, ఆర్ ఎస్సై లు శివశంకర్, రాములు, శిక్షణ పొందిన కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టులే కీలకం

**- 63వ జాతీయ ఫార్మసి వారోత్సవాల్లో పియు ఉపకులపతి ఆచార్య ఎన్ శ్రీనివాస్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు22, ప్రభాతవార్త:** ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టులు ఎనలేని కృషి చేస్తున్నారని పాలమూరు విశ్వవిద్యాలయ వీసీ శ్రీనివాస్ అన్నారు. పాలమూరు యూనివర్సిటీలో కాలెజ్ ఆఫ్‌ఫార్మసీ ఆడిటోరియంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 63వ జాతీయ ఫార్మసి వారోత్సవాలు 2024 వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా వీసీ హాజరై మాట్లాడుతూ ఫార్మారంగం దినదినాభివృద్ధి చెందుతుందని, ఫార్మసి పూర్తిచేసిన విద్యార్థులకుభవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని, ఫార్మసిస్టలు డాక్టర్స్ చేతిరాతను అర్థం చేసుకునే నైపుణ్యం కలిగి ఉంటారన్నారు. రిజిస్ట్రార్ చెన్నప్ప మాట్లాడుతూ దేశ ఆర్థిక అభివృద్ధిలో ఫార్మారంగం కృషి మరువలేనిదని, తెలంగాణలోని రెడ్డీస్ లేబరేటరీ ఎన్నో కొత్త మందులను కనుగొన్నదని గుర్తుచేశారు. ముఖ్య వక్త కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, ఫార్మసీ విద్యార్థులకు అకుంఠిత దీక్ష ఉండాలని, పేషెంట్స్ పట్ల ఓపికతో వ్యవహరించాలని,ఒక లక్ష్యం ఏర్పరచుకొని కష్ట పడాలని సూచించారు. త్వరలో రెడ్డీస్ ల్యాబరేటరీస్‌తో ఫార్మసీ కాలేజీ ఎంఓయు కుదుర్చుకుంటామని అన్నారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ డాక్టర్ నూర్జహాన్ ,ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ కే ప్రవీణ, విభాగ కన్వీనర్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్‌రవికుమార్, అధ్యాపకులు బి. చిన్నాదేవి, రవికాంత్, సోమేష్, శి.శిలాస్,సురేష్, ఈశ్వర్,బి.తరుణ్, స్వాతి,శారద, సుజాత, సరిత పాల్గొన్నారు.



# విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు, మెరుగైన విద్య అందించాలి

**■ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు**

**గద్వాల నవంబరు 22 ప్రభాతవార్త:** విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు మెరుగైన విద్యాను అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు ఆదేశించారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి సూచించారు.అలాగే తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు మెరుగైన వసతులు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తరగతుల నిర్వహణలో ఉన్న లోటుపాట్లను సరిదిద్దాలని, పాఠశాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఆదేశించారు.


గద్వాల బాలుర పాఠశాలలో
మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ నర్సింగరావు

విద్యార్థుల హాజరును పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇమాన్యుల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సగర కులస్తులను బిసి-ఏలో చేర్చాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 22 ప్రభాతవార్త:** సగర కులస్తులను బిసి-డి నుంచి బీసీ-ఏ జాబితాలోకి మార్చాలని శుక్రవారం మహబూబ్‌నగర్‌కి వచ్చిన బీసీ కమిషన్ చైర్మన్ బృందానికి సగరుల సమస్యల గురించి విన్నవిస్తు వినతిపత్రం అందించినట్లు నాగర్‌కర్నూలు జిల్లా సగరసంగం అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు తెలిపారు. అందులో భాగంగా సగరులను బీసీ-డి నుండి బీసీ-ఎ లోకి మార్చాలని డిమాండ్ చేశారు.సంచరాజాతులు,భవననిర్మాణ కార్మికులైన సగరులకు ఇందిరమ్మ ఇళ్ళల్లో రిజర్వేషన్ కావాలని కోరారు.కాంట్రాక్టర్ పనులకు ఉచిత లైసెన్సు ఇవ్వాలని, ప్రాజెక్టులు కట్టింది సగరులు కనుక ప్రాజెక్టు పనుల్లో నాన్ టెక్నికల్‌జాబుల్లో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ప్రభుత్వం సగరులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని, కులగణనలో మా వృత్తిని గుర్తించాల న్నారు. వినతి పత్రం అందించిన వారిలో సగర సంఘం జిల్లా అధ్యక్షు డు గట్టు శ్రీను మేస్త్రి, కోశాధికారి పడకంటి రాజు సగర, సురంపల్లీ సుధాకర్ సగర,గుంటి చంద్ర నారాయణ సగర, వావిలాల లక్ష్మయ్య, సగర, తిరుపతయ్య సగర, పర్వతయ్య సగర, వావిలాల సురేష్ సగర లు పాల్గొన్నారు.


బీసీ చైర్మన్ బృందానికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

**జడ్చర్ల, నవంబరు 22,ప్రభాతవార్త :** శీతా కాల పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభు త్వం బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వే షన్లు కల్పించాలని బిసి జాగృతి సేన మండలప్రధాన కార్యదర్శి గౌడుగు నర్సిములు కోరారు. జడ్చర్ల మండలవిద్యా వనరుల కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి, జనవరి నుండి ప్రారంభమయ్యే దేశజనాభా గణానలో గణనలో బీసీల కులాల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మల్లెబోయినపల్లి గోపాల్,పట్టణప్రధాన కార్యదర్శి వెంకటేష్, మండల సహాయ కార్యదర్శిచెన్నయ్య, సహాయ కార్యదర్శి, కురగడ్డ పల్లి నాగేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నర్సిములు

## సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**ధన్వాడ, నవంబరు 22 ప్రభాతవార్త :** ఈనెల 22 నుండి 24 వరకు మూసాపేట్ మెదక్ జిల్లాలో జరిగే 21వ తెలంగాణ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జట్టు తరఫున పాల్గొనుటకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో చదువుతున్న ఉదయ్ కిరణ్, కార్తీక్, ఓంకార్, అరవింద్ఎంపికయ్యారని ప్రిన్సిపల్ రాజారాం పిడి డా.రామ్మోహన్ గౌడ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు వీరి ఎంపిక పట్ల గిరిజన గురుకుల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సాంబయ్య నాయక్ పి ఈ టి ఆంజనేయులు ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రశంసలు తెలిపారు.

## ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం అన్యాయం

**మాగనూరు, నవంబరు 22 ప్రభాతవార్త :** మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనలో ఉపాధ్యాయులను బాధ్యులు చేస్తూ డీఈవో అబ్దుల్ ఘని, మండల విద్యాధికారి మురళీధర్‌రెడ్డి, మధ్యాహ్న భోజనం ఇంచార్జ్ ఉపాధ్యాయులు బాబు రెడ్డిలను సస్పెండ్ చేయడం అన్యాయమని జిహెచ్ఎం గణేష్ సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగుడే బల్లూరులో మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసననువ్యక్తం చేశారు.పాఠశాల జిహెచ్ఎం గణేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం వికటించడంలో ఉన్నతాధికారులనుఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. మధ్యాహ్న భోజన బాధ్యతల నుంచిఉపాధ్యాయులను తప్పించి బోధనకు పరిమితం చేయాలని ఆయన కోరారు. మధ్యాహ్న భోజనం పథకంను అక్షయపాత్ర ఫౌండేషన్‌కు బాధ్యతలు ఇవ్వాలని ఆయన కోరారు. వెంటనే సస్పెండ్ గురైన ఎంఈఒ వీధుల్లోకి తీసుకోవాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమలరావు, ఆనంద, చంద్రశేఖర్, అర్జున్, రాజన్న, నర్మద,శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అలంపూర్ బిఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులుగా శశివర్మ తేజ నియామకం

**ఇటిక్యాల, నవంబరు 22 ప్రభాతవార్త:** కమిటీలతో పార్టీ బలోపేతం అవుతుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసి మెంబర్ ఘనపురం కృష్ణ అన్నారు. జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని ఎర్రవల్లిలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే స్థానిక ఎన్నికల వరకు గ్రామ స్థాయిల వరకు పార్టీ నిర్మాణం ఉండేలా కమిటీలను ఏర్పాటు చేయాలనీ సూచించారు. కార్యకర్తలు, గ్రామ కమిటీలే పార్టీకి పట్టు కొమ్మలని అన్నారు. క్షేత్ర స్థాయిలో పూలేఅంబెడ్కర్ భావజాలమును భోదించాలని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లు మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంలో వచ్చాయని పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ వ్యవహరిస్తుందనివిమర్శించారు. మహనీయుల భావజాలంతో పాటు ప్రభుత్వ యొక్క మోసలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని త్వరలో వచ్చే స్థానిక ఎన్నికల నామినేషన్ ల కొరకునాయకులకు,కార్యకర్తలు సిద్ధంగాఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం అలంపూర్ అసెంబ్లీ అధ్యక్షులుగా టి. శశివర్మ తేజను,ఉపాధ్యక్షులుగా యామిని సుంకన్న, ప్రధాన కార్యదర్శిగా కోళ్ల మోహన్ రాజు,కోశాధికారిగా రాజారత్నం ను నియమించి నియామక పత్రంఅందజేశారు.అదేవిధంగా ఇటిక్యాల మండల అధ్యక్షులుగా చాగాపురంకు చెందిన జీ. మైఖేల్ ప్రధాన కార్యదర్శిగా సికిందర్‌బాబులను నియమిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షులు జీ.మణికుమార్, జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్, మల్దకల్ మండలం ప్రధాన కార్యదర్శి రామ్, పోగు నరేష్ కుమార్, శాంతి రాజులు ఉన్నారు.

## బీసీల రిజర్వేషన్ 42 శాతం పెంచాలి

**నారాయణపేటౌన్, నవంబరు22 ప్రభాతవార్త:** బీసీల రిజర్వేషన్ 42 శాతం పెంచాలని శుక్రవారం నారాయణ పేట్ జిల్లా బీసీల తరపున పేట జిల్లా నాయకులు మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో బీసీ కమిషన్ ను కలవడం జరిగింది, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ గారిని మరియు సభ్యులను కలవడం జరిగింది, బీసీ కమి షన్ ద్రుష్టి కి బీసీ ల సమస్యలు తీస్కొని రావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రములో బీసీ ల రిజర్వేషన్స్ 42 పెంచాలి, అదేవిదంగా విద్యా, ఉద్యోగా, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్స్ అమలు చెయ్యాలి, ఈ రిజర్వేషన్స్ అమలులో పూర్తి చిత్త శుద్ధి తో పని చెయ్యాలి,ప్రభుత్వంకి బీసీకమ్మిషన్ సిపారసు చెయ్యాలి, 42 రిజర్వేషన్స్ అన్ని రంగాల్లో యివ్వాలి, మళ్ళీ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం 50 మించరాదు అని నిబంధన సాకు చూపి రిజర్వేషన్స్‌లు పెంచకుండా ఉంటే ఇది బీసీ లను పూర్తిగా మోసం చెయ్యడం అయితుంది కాబట్టి తప్పకుండ అన్ని రంగాల్లో బీసీ ల రిజర్వేషన్స్ పెంచాలి అని బీసీ కామ్మిషన్ ద్రుష్టికి తీస్కొనివచ్చిన సామాజిక కార్యకర్త, గవినోళ్ల శ్రీనివాస్, బాపన్‌పల్లి,గౌని శ్రీనివాస్,గుంముక్ల మాజీ ఎంపీటీసీ, నరేష్ గౌడ్ కాన్‌కుర్తి, మల్లప్ప, తో బాటు తదితరులు ఉన్నారు.


**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR (FAC) AT: RED HILLS, HYDERABAD**
**DIS/ARB/CF.No. 459 of 2024**

**Between: -**
**M/s.Neeladri Chit Fund Private Limited.,** #1-2-597/2, Baraf Bagh Colony, Domalguda, Hyderabad - 500 029, Represented by its Legal Asst Manager P.Sadashiva Reddy **.....Disputant**

**AND**

01.Sri.Amarnath Reddy Surapureddy, S/o.Sri.S.Chinna Ankireddy, aged about 37 years, Occ:Business, Desig: Proprietor, M/s.Sanjeevini Agencies, # 1st Floor, H.No.1-7-152/E/F, Mothi Nagar, Mahabubnagar -509 001. And also R/o.H.No.3/97, Kanaka dripalle village, Kolimigundla (M), Itikala, Kurnool District, Andhra Pradesh -518123
03. Sri.Balaraju Yerukali, S/o.Sri. Y.Bheemanna, aged about 37 years, Occ:Business, Desig: Proprietor, M/s.New Balaji Wines, R/o.H.No.1-74, Teelair, Mahabubnagar -509 351.
04. Sri.Raghavender Reddy Chiluka, S/o.Sri.C.Venkat Reddy, aged about 40 years, Occ:Pvt Emp, O/o.Micro Labs Limited, EMP No.93964, Dept:Marketing, Location:Mahabubnagar, Desig:TE, #31, Race Course Road, Bangalore-560001. R/o.H.No.2-96/3, Kondrapalle, Mahabubnagar -509 001. **...Opponents**

Please take notice that the above dispute is filed against you for Recovery ofRs.7,63,981/-and the same is posted on 30-11-2024for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, District Registrar Office,H.No:11-5-338, Near Niloufer Hospital, Red Hills, Hyderabad at 11.00 A.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator(FAC) on that day the matter will be heard and decided ex-parte.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR (FAC))
**B. JANAKIRAMULU @ JK**
Advocate
Counsel for Disputant

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR (FAC) AT: RED HILLS, HYDERABAD**
**DIS/ARB/CF.No.462 of 2024**

**Between: -**
**M/s.Neeladri Chit Fund Private Limited.,** #1-2-597/2, Baraf Bagh Colony, Domalguda, Hyderabad - 500 029, Represented by its Legal Asst Manager P.Sadashiva Reddy **.....Disputant**

**AND**

01. Sri.Prathap Singh, S/o.Mr.Chander Singh, aged about 57 years, Occ:-Govt Emp, O/o.Govt Medical College, EMP Code:1732704, Desig: Office Superintendent ,O/o.Govt Medical College, Mahabubnagar-509002. R/o. Quarter No.205, Government Medical College Campus, Tirumala Hills, Jadcherla Road, Mahabubangar- 509 001. And also R/o.H.No.3-2-21, Near Post Office, Tandur, Vikarabad -501 141. And also R/o.19-102, Vivekananda Nagar, Near Ration Shop, Dilsukh Nagar, Saroor Nagar, KV Ranga Reddy -500 060.
02. Sri.Sharath Babu Madhigatla Gandla, S/o Sri.M.G.Vishwanadham, aged about 56 Years, Occ: Govt Emp, O/o.Govt Medical College, EMP Code:0901698, Desig: Health Educator (General) Department of PSM/Community Medicine, SGV214262D, Mettugadda, Mahabubnagar -509001. R/o.#23-61/A, 3rd Floor, St.No.06, Nethaji Nagar, Saroor Nagar, Ranga Reddy -500 060.
03. Smt.Indira Bai, W/o.Sri. Sathyanarayana Singh, aged about 46 years, Occ:Govt Emp, O/o.Govt Medical College, EMP Code:1717580, Desig: Medical Social Worker Grade-I, SVG214262D, Mahabubnagar -509001 R/o.H.No:17-141/C, Near Sai Ram Theatre, Achampet, Mahabubnagar - 509 375.
04. Smt.Padma Chinthakunta, W/o.Sri. Kantha Rao, aged about 56 years, Occ:Govt Emp, O/o.Govt.Medical College, EMP Code:1930104, Desig: Medical Social Worker Grade-1, Mahabubnagar-509001. R/o.H.No.4-36, Near Gram Panchayath, Shanthi Nagar, Kodada (M), Nalgonda - 508 206. **...Opponents**

Please take notice that the above dispute is filed against you for Recovery ofRs.1,95,090/-and the same is posted on 30-11-2024for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, District Registrar Office,H.No:11-5-338, Near Niloufer Hospital, Red Hills, Hyderabad at 11.00 A.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator (FAC) on that day the matter will be heard and decided ex-parte.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR (FAC))
**B. JANAKIRAMULU @ JK**
Advocate
Counsel for Disputant

## పేదింటి ఆడపడుచులకు సిఎం రేవంత్‌రెడ్డి పెద్దన్న

మొదటిపేజీ తరువాయి భాగం..

చేసుకునే విధంగా నా వంతు సహాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మహిళలు ఈ కళ్యాణ లక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, నాయకులువెంకటేశ్వర్‌రెడ్డి డి.ఆర్‌శ్రీధర్,డి.వై రామన్న, మహబూబ్, ప్రభాకర్‌గౌడ్, వీరన్నగౌడ్,దర్శెల్లి,శ్రీరాములు, కర్రెప్ప,గోవిందు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేసిన ఎమ్మెల్యే, అడిషనల్ కలెక్టర్

మొదటిపేజీ తరువాయి భాగం..

ఆర్డర్‌ను క్యాన్సల్ చేయాలని విద్యార్థులు ఎమ్మెల్యేకు అడగగా ఈ విషయం పైన పూర్తిగా నివేదిక సిద్ధం చేసిన తర్వాత ఎలాంటి తప్పులు చేయని యెడల తప్పకుండా ఉపాధ్యాయులు తిరిగి విధుల్లోకి వస్తారని ఈ విషయంపై అడిషనల్ కలెక్టర్ బెన్ షాలం మాట్లాడుతూ డీఈఓ అబ్దుల్ గనికి మరియు ఆర్డీవో ఎంపీడీవో సోకాస్ నోటీసులు జారీ చేసినట్లు తెలియజేయడం జరిగింది ఇకపైన ఇలాంటి తప్పులు జరిగినట్లయితే ప్రభుత్వం చట్టపరమైనటువంటి చర్యలు తీసుకొని విద్యార్థులకు నాణ్యమైనటువంటి మధ్యాహ్న భోజనం అందించడానికి సిద్ధంగా ఉందని అదే విధంగా ఎమ్మెల్యే శ్రీహరి గతంలో మూడుసార్లు ఈ విధంగా జరగడం విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగించడం జరిగిందని ఇట్టి విషయంపై గతంలో జరిగినటువంటి తుది నివేదిక అందించాలని కోరడం జరిగింది ప్రస్తుతం ఇంచార్జ్ హెడ్మాస్టర్ కళావతిగా పూర్తి బాధ్యతలు అందించడం జరిగిందని తెలియజేశారు.ఈరోజు మధ్యాహ్నం భోజనం తనిఖీలు నిర్వహించి విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది విద్యార్థులు ఈరోజు ఉన్నట్టుగా ప్రతిరోజు ఉంటే బాగుంటుందని గతంలో సాంబారు వంకాయ మాత్రమే వండే వాళ్ళని ఎమ్మెల్యేకు తెలియజేయడం జరిగింది తప్పకుండా ఇకనుండి విద్యార్థులకు నాణ్యమైనటువంటి మధ్యాహ్న భోజనం అందించడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తప్పకుండా ఇకనుండి పాఠశాలను సందర్శించి ఇలాంటి తప్పులు జరిగినట్లయితే కఠినమైనటువంటి చర్యలు తీసుకుంటానని విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది.

## బాధిత రైతాంగానికి న్యాయం చేస్తాం



రికార్డులను పరిశీలిస్తున్న జేసీ కె.సీతారామరావు

**బిజినేపల్లి, నవంబరు 22 ప్రభాతవార్త:** వట్టెం శివారులోని అడ్డగుట్ట ప్రాంతంలో యాభై ఏండ్ల నుంచి సాగు చేసుకొని జీవనం సాగిస్తున్న భూమిని ఎలాంటి పరిహారం ఇవ్వకుండా తమ నుంచి లాగేసుకున్నారని బాధిత దళిత రైతులు జేసీ కె.సీతారామరావు దృష్టికి తీసుకొచ్చారు. వట్టెం ఆర్అండ్ఆర్ కాలనీని జెసి శుక్రవారం సందర్శించారు. కాలనీ లోని గ్రామపంచాయతీ భవనం జరుగుతున్న అభివృద్ధి పనుల పై ఆరా తీశారు. వట్టెం శివారు లోని 366 సర్వే నెంబరులోని ప్రభుత్వ భూమి దళిత కుటుంబాలకు దాదాపు 30 ఎకరాలు సాగు చేసుకొని బ్రతికేందుకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది అని బాధితులు జెసికి విన్నవించారు. అర్అండ్ఆర్ కాలనీ నిర్మాణంలో భాగంగా దళితులకు ఇచ్చిన భూమిని ప్రభుత్వం ఆలయ నిర్మాణం, స్మశాన వాటిక వంటి ఇతర అవసరాలకు కేటాయించింది అని వాపోయారు. దీంతో రిజర్వా యర్ నిర్మాణంలో పట్టా భూములు పూర్తిగా కోల్పోవడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన భూమిని కూడా ఎలాంటి పరిహారం ఇవ్వకుండా తీసుకోవడంతో తీవ్రంగా నష్టపోయామని అవేదన వ్యక్తం చేశారు.భూమికి భూమి లేదా పరిహారం ఇచ్చి అదుకోవాలని బాధిత రైతులు జేసీకి విన్నవించారు.పూర్తి స్థాయిలో విచారణ చేసి,రికార్డులు పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలుతీసుకుంటామని తెలిపారు.బాధితులు ఆవేశానికి వెళ్లిచట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడవద్దని సూచించారు. జెసి వెంట జడ్పీ సీఈవో దేవా, డిఆర్‌డిఓ ఓబులేషు, అడిషనల్ డిఆర్ఓలక్ష్మినారాయణ, ఆర్డిఓసురేష్ డీఎస్ఓశ్రీనివాస్, తహసిల్దార్ శ్రీరాములు తదితరులున్నారు.

## వాహన నిబంధనలు అందరు పాటించాలి : ఎస్ఐ



కొత్తకోటలో వాహనదారులతో మాట్లాడుతున్న ఎస్సై మంజునాథ్‌రెడ్డి

**కొత్తకోట నవంబరు22 ప్రభాతవార్త:** నూతన కొత్తవాహనాల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని కొత్తకోట ఎస్సై మంజునాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం కొత్తకోట చౌరస్థలో వాహన దారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరి బైక్‌కు డ్రైవింగ్ లైసెన్స్, బైక్ఇన్సూరెన్స్,వాహన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని చెప్పారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, హెల్మెంట్ లేని ప్రయాణం ప్రమాదం అని అన్నారు. తప్పకుండ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలనునడపాలని చెప్పారు.మైనర్ డ్రైవింగ్ వల్లచాలా ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయని అందుకే తమ పిల్లలకు బైక్ లు ఇవ్వొద్దని అన్నారు. లైసెన్స్ లేకుండా ఎవరు వాహనాలు నడపవద్దని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిం చారు. బైక్‌లకు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపవద్దని అనుకోకుండా ప్రమాదాలు జరిగితే గుర్తించడం కష్టం అవుతుందని అందుకే నంబర్ ప్లేట్ కచ్చితంగా వేసుకోవాలని అన్నారు. అదేవిదంగా మైనర్ యువకులు బైక్‌లను అధిక స్పీడ్‌తో వెళ్తుంటారని వాటి వల్ల కూడా అనేక ప్రమాదాలు జరుగుతాయాని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే భారీ జరిమానా ఉంటుందని కొత్త చట్టప్రకారం జరిమాన ఉంటుందని గుర్తుచేశారు. అదేవిదంగా యువకులు డ్రగ్స్ తీసుకోని వాహనాలు నడుపుతున్నారని అది కూడా గుర్తించే పనిలో ఉన్నామని చెప్పారు. అలాగే చాలా మంది ఆన్లైన్ బెట్టింగులో ఉన్నారని అది కూడా మాదృష్టికి వచ్చిందని దాని వల్ల ఆన్లైన్‌లో మోసపోతున్నారని తెలిపారు. ఇటీవల ఫ్రీబస్సు వచ్చిన కానుంచి మొబైల్ దొంగతనాలు కొత్తకోటలో ఎక్కువైతున్నాయని వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఈ మధ్యకాలంలో ఎస్బిఐ ద్వారా ఏపీకే అప్ వస్తుందని దానిని మనం డౌన్లోడ్ చేసుకుంటే మనకు తెలియకుండానే మన ఖాతాలు ఓపెన్ అవుతున్నాయని వాటిలో ఎంత ఉంటే అంత డబ్బులు తీసేసుకుంటు న్నారనిఅందుకే అలాంటి అప్ లను డౌన్లోడ్ చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొత్తకోటలో ఇదివరకు దొరికిన 19 వాహనాలకు జరిమాన కట్టించమని చెప్పారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్‌లు రవి,కృష్ణ, వెంకట్రాంరెడ్డి,ట్రాఫిక్ రాంచందర్, రాంచందర్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**నారాయణపేట టౌన్, నవంబరు 22 ప్రభాతవార్త:** విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన శుక్రవారం అభంగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. అందుకు సంబంధించి గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట మండలం అభంగాపూర్ గ్రామానికి చెందిన రైతు మేకం భీమప్ప (30) శుక్రవారం రోజువారీగా తన పొలానికి వెళ్ళాడు. తన బోరుదగ్గర ఫీజు పోవడంతో ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఏబిస్విచ్‌ను బంధు చేయడానికి ట్రాన్స్ఫార్మర్ దగ్గరకు వెళ్లాడు. విద్యుత్ షాక్ తగలడం అక్కడికక్కడే కింద పడిపోయాడు. విషయం గమనించిన కొందరు ట్రాన్స్ఫార్మర్ దగ్గరకు వెళ్లి చూడగా అప్పటికే ప్రాణాలు కోల్పో యాడు. పోస్టుమార్టం నిమిత్తం నారాయణపేట జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య సత్యమ్మతో బాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. విద్యుత్ షాక్ కారణంగా మృతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ప్రజాపంథా జిల్లా నాయకులు కాశీనాథ్, ప్రభుత్వాన్ని కోరారు.

## టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన మాజీ జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య

**గద్వాల నవంబరు 22 ప్రభాతవార్త :** టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. త్వరలోనే గద్వాల మెడికల్ కాలేజ్, కేటిదొడ్డి మండలం కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రారంభోత్సవం,ఐటిఐ కళాశాల అసంపూర్తి పనుల అభివృద్ధి పనులను చేపట్టాలని,అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి చర్చించి, గద్వాల ప్రాంత పలు అభివృద్ధి పనులను శంకుస్థాపనకు ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించాలని కోరారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన

**మాగనూరు,నవంబరు 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం, గురువారం జరిగినటు వంటి మధ్యాహ్న భోజనం కలుషిత మైనటువంటి ఆహారం తినడం వలనవిద్యార్థులకు అస్వస్థ కలిగినటువంటి విషయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు మరియు ఎంఈఓ ను విధుల నుండి తప్పించడం చాలా శోచనీయం వెంటనే వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్యాట్ ఉపాధ్యాయ బృందం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.



## ఆధ్యాత్మికతకు నిలయంగా శివుని గుట్ట

◆ఒకే గుట్టపై శ్రీపాండురంగ నాయక, శివాలయం, అమ్మవార్ల దేవాలయాలు

◆అభివృద్ధి చెందితే పర్యాటక కేంద్రంగా వెలిసే అవకాశం



గుట్టపై వెలిసిన శివాలయం



గుట్టపై వెలిసిన పాండురంగనాయక స్వామి దేవాలయం

**వెల్దండ, నవంబరు22 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి సమీపంలోని శివుని గుట్టపై వెలసిన శ్రీ పాండురంగనాయక దేవాలయం, శివాలయం, మైసమ్మ అమ్మ వారి ఆలయం అభి వృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయానడంలో అతిశయోక్తి లేదు. ఆధ్యాత్మికతకు నిలయంగా శివుని గుట్టపై కొలువుదీరిన దేవాలయాలకు దీపదూప నైవేద్యాలు కరువైయ్యాయి. గతంలో అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరిగేవని వెల్దండలో నానుడి ఉంది. శివుని గుట్టపై ప్రధానంగా శివాలయం మరమ్మత్తులకు ఇటీవల వెల్దండ గ్రామానికి చెందిన మసిగుండ్ల వెంకటేష్ అనే యువకుడు ముందుకు వచ్చి దేవాలయంలో చిన్న చిన్నమరమ్మ త్తు పనులతో పాటు టైల్స్ ఏర్పాటు చేశారు. ప్రధానంగా కార్తీక మాసం కావడంతో భక్తులు శివునిగుట్టపైకి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు గమనించిన వెంకటేష్ స్థానిక సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలతో కలిసి మట్టి రోడ్డు పనులను చేయడంతో భక్తులుగుట్టపైకి వెళ్లేందుకు కొంత మెరుగైన సౌకర్యం ఏర్పడింది. రోడ్డు మార్గంతో పాటు శివుని గుట్టపై కొంతమేర చదును చేసి భక్తుల సౌకర్యార్థం జెసిబి సహాయంతో శిథిలావస్థలో ఉన్న శ్రీ పాండురంగ దేవాలయ ప్రాంగణంపిచ్చి మొక్కలు ముళ్ళ చెట్లను తొలగించారు. దేవాదాయశాఖ అధికారులు స్పందించి ఆలయాల మరమ్మతుకు నిధులు సమకూరుస్తే నిత్యం పూజలు అందుకునే అవకాశం ఉంది. మరింత మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని పలువురు గ్రామస్తులు పేర్కొంటున్నారు. దేవాలయం మరమ్మత్తులకు భక్తులు సైతం ముందుకు రావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**అనంత పద్మనాభ స్వామి ఆకారంలో పాండు రంగనాయక స్వామి:** కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి రూపాన్ని పోలి ఉన్న శ్రీపాండురంగనాయక స్వామి విగ్రహం ఉండడం ఇక్కడి ప్రత్యేకత.

**గుట్టపై కోనేరు ప్రసిద్ధి:** శివునిగుట్టపై పెద్దకోనేరు,చిన్న కోనేరులు ఎంతో ప్రసిద్ధి చెంది నవి. పెద్ద కోనేరులో తామర పూలు పూయడం ఇక్కడ ప్రసిద్ధి. అలాగే చిన్న కోనేరులో ఉమామహేశ్వర పాపగుండం మాదిరిగా నీరుఎంతతోడితేఅంత రావడం ఇక్కడి ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.

**గుహలో మైసమ్మ దేవాలయం:** శివుని గుట్టపై గుహలో మైసమ్మ దేవాలయం ఉంది. మైసమ్మ దేవత విగ్రహం వద్దకు వెళ్లి చూసే వరకు గుహలో అమ్మవారు ఉన్నట్లు తెలవదు.

**ఆదివారం ప్రత్యేక పూజలు,హోమాలు : మసిగుండ్ల వెంకటేష్, వెల్దండ గ్రామం...** ఈ ప్రాంతం అభివృద్ధి చెందితే.. గ్రామీణ ప్రాంతాలలో పర్యాటక ప్రాంతంగా పేరు ప్రసిద్ధి చెందే అవకాశం ఉంది. గుట్టపై శివాలయంతో పాటు, శ్రీపాండురంగనాయక దేవాలయం, అమ్మవారి దేవాలయం, కోనేరులు ఉండడం ఇక్కడ విశేషం. గుట్టగుహలో శ్రీపాండురంగనాయక స్వామి వెలిసినారు. గుట్టపై గోపురం ఏర్పాటు నాటి పురాతన కట్టడాలకు తార్కారంగా నిలుస్తుంది. ఈ ఆదివారం ప్రత్యేకపూజలు హోమాలు, వ్రతాలు నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని వెంకటేష్ కోరారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- బాలికల హాస్టల్లో జరిగిన సంఘటనపై కలెక్టర్ ఆరా



మోడల్ స్కూల్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్

**కొత్తకోట నవంబరు 22 ప్రభాతవార్త:** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని భోజనంలో తేడా వస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కొత్తకోట మండలం అమడబాకుల జూనియర్ కళాశాల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యత, వాటి గడువు తేది పరిశీలించడంతో పాటు స్టాక్ రిజిస్టరును పరిశీలించారు. ఆహార పదార్థాలు వచ్చినప్పుడు అవి ఎన్ని వచ్చాయి, వాటి నాణ్యత ఎలా ఉంది అనేది విద్యార్థుల కమిటీ ద్వారా పరిశీలన జరిపి రిజిస్టరులో వారి సంతకం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు.అనంతరం బాలికల వసతి గృహంపై ఆరా తిశారు. ఇది వరకు జరిగిన సంఘటన పై ఫైర్ అయ్యారు. బాలికలు ఉన్న హాస్టల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే అధికార యత్రాంగంఎమ్ చేస్తుంది అని మండిపడ్డారు. సుమారు 105 మంది ఉన్న బాలికలకు రక్షణగా ఉండాల్సిన వారే ఇలాంటి సంఘటనలకు పాల్పడితే ఎలా అని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రస్తుతం బాలికలకు కేర్ టెకర్, వాచ్మెన్, ఏ ఎన్ ఎమ్ లేదని ఇది వరకు ఉన్నవారిని సస్పెండ్ చేయడం జరిగిందని ప్రస్తుతం వారికీ ఎలాంటి సమస్యలు ఉన్న కస్తూర్భ ఎస్ ఓ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కూడా పాఠశాల సమయంలో ఏ సమస్య వచ్చిన స్పందించాలని ఆదేశించారు. రాత్రి పూట బాలికలకు రక్షణ కల్పించాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం మండల విద్యాధికారి కృష్ణయ్య, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల హక్కుల కోసం పోరాడుదాం వారికి అండగా నిలుద్దాం

- జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.అల్వాల్‌రెడ్డి



జీపుజాత కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**బాలానగర్, నవంబరు 22 ప్రభాతవార్త:** ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును తాము ఏకపక్షంగా వ్యతిరేకిస్తున్నామని, రైతాంగ హక్కుల కోసం వారికి అండగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్. అల్వాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నుండి జడ్చర్ల నియోజకవర్గం వ్యాప్తంగా రైతన్న హక్కుల కోసం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో బాలానగర్ మండలంలో జీపుజాత కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వ్యాపారస్తులకు మాత్రం అనుకూలంగా చట్టాలు చేస్తుందని, ఎరువుల ధరలు పెంచుకుంటూ పోతుందన్నారు. ప్రతి రాజకీయ నాయకుడు రైతులను పొగడడం అనవాయితీగా మారిందని, రైతులు 70 ఉండడమే దానికి కారణమని పేర్కొన్నారు. రైతే రాజు అని, దేశానికి అన్నం పెట్టేవాడు రైతు అని, రైతులేని రాజ్యం లేదని అన్నారు. రైతులు అనేక సమస్యలతోసతమతమవుతున్నారని, రైతులు జీతభత్యాలు లేకుండా బతుకుతున్నారని గుర్తు చేశారు. బ్యాంకులు ఇచ్చే అప్పు కేవలం నాలుగు ఎకరాలకు మాత్రమే పెట్టుబడి రుణంగా ఇస్తారని, ఐదవ ఎకరానికి ఇవ్వరని, దీంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతుకు పెట్టుబడి రుణము ఇంటి అవసరాలకు వాడుకొని, వ్యవసాయానికి మాత్రం ప్రైవేటు వ్యక్తులపై ఆధారపడి మూడు రూపాయల వడ్డీకి అప్పు తెచ్చి వ్యవసాయం చేస్తారని పేర్కొన్నారు. రైతు పంట దెబ్బ తింటే రెండవసారి బ్యాంకులు అప్పు ఇవ్వకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులను మళ్ళీ ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపురిస్తుందని తెలిపారు.ప్రతి ఒక్కరు రైతులను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, న్యాయం చేయడానికి ఎవరు ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకులు కుదవ పెట్టుకునే లక్ష రూపాయలు మాత్రమే రుణంగా ఇస్తారని, అదే బంగారం కుదువపెట్టుకుంటే మాత్రం 60 శాతంలోన్ ఇస్తారని ఇదెక్కడి న్యాయమని ఆయన ప్రశ్నించారు. ప్రైవేటు వ్యక్తులు భూమిని అమ్మినట్టు రిజిస్ట్రేషన్ చేసి ఇస్తేనే ఎకరాకు రైతులకు ఐదు లక్షల రూపాయలు అప్పు ఇవ్వడానికి ముందుకు వస్తారని, కొన్నిసార్లు రిజిస్ట్రేషన్ చేసుకొని అప్పు ఇవ్వకపోతే పోలీస్ స్టేషన్ కు వెళ్లినా రైతులకు న్యాయం జరగడానికి వీలు లేకుండా పోయిందని తెలిపారు. రైతులకు పోలీసులు న్యాయ సహాయం చేస్తున్నారో, బ్యాంకులు అప్పులు ఇస్తున్నారో లేదో, అలాగే రైతులను మోసం చేసిన వారిపై కోర్టులు శిక్షలు వేస్తున్నాయో లేవో ప్రతి ఒక్కరు గమనించాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతులకు తాము అండగాఉండేందుకే ఇలాంటి జీపు జాత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఇది రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఆందోళన కార్యక్రమాలు చేయడానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని అల్వాల్ రెడ్డి స్పష్టం చేశారు.

## వినతులు, సూచనలు ప్రభుత్వానికి నివేదిస్తాం

మొదటిపేజీ తరువాయి భాగం

అత్యాచారాలు,అ న్యాయాలకు బి.సి..అత్యాచారాల నిరోధక పరిరక్షణ చట్టంతేవాలని స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతులు, అభిప్రాయాలు తెలిపారని అన్నారు. బెస్త కులాల పేరున నకిలీ కుల సర్టిఫికెట్ లు జారీ అవుతున్నట్లు తెలిపారని,ఈ విషయం పై జిల్లా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు బి.సి.ఫెడరేషన్ ఏర్పాటు చేసినట్లు చైర్మన్ పాలక వర్గాలు ఏర్పాటు చేసినట్లు,కొన్నిటికి ప్రకటించిపాలకవర్గం ఏర్పాటు చేయలేదని నిధులు కేటాయించాలని వినతులు వచ్చాయని తెలిపారు. కుమ్మరి కులస్తులకు ఉచిత విద్యుత్ సౌకర్యం,క్రిమీ లేయర్ తొలగించాలని డిమాండ్,మైనార్టీ ఫకీర్‌సాబ్‌లను ఎం.బి.సి.లో చేర్చాలని, బి.సి. కులాలు గ్రూప్ మార్పు చేయాలని, మేదరి బి.సి.నుండి ఎస్.టి.కి, ఉప్పరి బి.సి.డి నుండి ఎస్.టి.కు,వడ్డెర బి.సి. ఏ నుండి ఎస్.టి కి ముదిరాజ్ బి.సి.బి నుండి ఏ కు మార్చాలని కోరినట్లు తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న ఎమ్మెల్యే తుడి మెగారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నవంబరు 22 ప్రభాతవార్త:** నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ రెసిడెన్షియల్ హబ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదముద్ర వేస్తూ శుక్రవారం జీఓ జారీ చేసిందనీ తెలిపారు. విద్యావర్తిగా పేరుగాంచిన వనపర్తి కీర్తి కిరీటల్లో మరో అద్భుతం ఆవిష్కృతమైందనీ అన్నారు.ఈ ఎడ్యుకేషనల్ రెసిడెన్షియల్ హబ్ నిర్మాణంతో వనపర్తి నియోజకవర్గంలో ఇంటర్నేషనల్ స్థాయి ఎడ్యుకేషన్ అందించవచ్చునని అద్భుతమైన అవకాశాలు ఉండి ఉన్నత విద్యను అభ్యసించలేని విద్యార్థులందరికీ ఈ ఎడ్యుకేషనల్ హబ్ ద్వారా బంగారు భవిష్యత్తును ఇవ్వబోతున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో వనపర్తిలో ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి త్వరలోనే శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాట్లు చేసేందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు.

## మధ్యాహ్నం భోజనంలో అవకతవకలు

**ధన్వాడ, నవంబర్ 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలోఅవకతవకలు జరుగుతున్నాయని ధన్వాడ ఎంఈఓ గాయత్రికి ధన్వాడ మండల్ ఏబీవీపీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మెనూ ప్రకారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహించడం లేదు. మధ్యాహ్న భోజనములో విద్యార్థులకు అందాల్సిన పౌష్టికాహారం అందడం లేదు వారానికి అందించాల్సిన గుడ్లు ఏ పాఠశాలలో ఇవ్వడం లేదు .ప్రతి పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్‌ను వినియోగించడం లేదు ఈ విషయాలనువెంటనే పరిష్కరించాలని లేనియెడలఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని ఎంఈఓకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మండల కన్వీనర్ బాలరాజు పట్టణఅధ్యక్షులు రవికుమార్, శివ, కురుమూర్తి, నవీన్ పాల్గొన్నారు.

## ఘనంగా యాదవుల సదర్ ఉత్సవాలు



**భూత్పూర్,నవంబరు22 , ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సదర్ ఉతవాలను స్థానిక శివాలయం వద్ద యాదవులు,గ్రామ పెద్దలు,యాదవ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.దాదాపు 10 దున్నరాజులను భూత్పూర్ చౌరస్తా నుంచి శివాలయ వరకు ప్రదర్శనగా తీసుకెళ్లి విన్యాసాలను నిర్వహించారు.ఈ సందర్భంగా శివాలయం వద్ద దున్నరాజులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అలంకరించారు.దున్నరాజుల విన్యాసాలను వీక్షించేందుకు భూత్పూర్‌తో పాటు గోప్లాపూర్,పోతులమడుగు, శేర్పల్లి, నర్సింగాపూర్, గోపన్నపల్లిల నుంచి యాదవులు,గ్రామస్తులు తండోపతండాలుగా తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘాల నాయకులు జుర్రు నారాయణ యాదవ్,రవియాదవ్,రమేష్ యాదవ్, వెంకటనారాయణ యాదవ్,గోపాల్ యాదవ్,శివ యాదవ్,హన్మంతు యాదవ్,కడప సాయిలు,దుబాయ్ సాయిలు,కోట్ల కిష్టయ్య యాదవ్, మహేష్ యాదవ్,రెడ్డికుంట రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో యాదవులకు సముచిత స్థానం : ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో యాదవులకు సముచిత స్థానం లభించిందని అన్నారు. యాదవులకు చట్టసభల్లో తగిన న్యాయం జరిగేలా రేవంత్ సర్కార్ కృషిచేయాలని కోరారు.యాదవులంతా ఐక్యంగా ఉంటూ హక్కుల కోసం పోరాటం చేయాలని లక్ష్మణ్ యాదవ్ పిలుపునిచ్చారు.

## మోడీ ఫాసిస్ట్ పాలనకు వ్యతిరేకంగా కార్మికులు సంఘటితంగా పోరాడాలి



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

**నారాయణపేట టౌన్, నవంబరు 22 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ ఆర్ గార్డెన్ లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వర్గంగా కాశీనాథ్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ,బలరాం సిపిఎం జిల్లా నాయకులు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వచ్చిన, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ఎస్ ఎల్ పద్మ మాట్లాడుతూ నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పరిపాల నఎన్నికల వాగ్దానాలు విస్మరించి, అన్నదాత రైతన్నకు, సంపద సృష్టికర్త కార్మిక వర్గానికి మరణ శాసనం లిఖించాడని వారు అన్నారు. ఉపాధి భద్రత అంటూ ప్రగల్బాలు పలికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలని బహిరంగంగా అమ్మేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పండించిన ధరకు గిట్టుబాటు ధర లేదు కానీ, నిత్యవసర సరుకుల ధరలను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని తెలిపారు. మోడీ ప్రధానమంత్రి పదవి చేపట్టిన నాడు 50 లక్షల కోట్ల అప్పు ఉంటే నేడు 175 లక్షల కోట్లకు పెరిగిందనన్నారు. ప్రతి భారతీయ పౌరుడు పై లక్ష ఇరవై ఐదువేల రూపాయలు అప్పు రుద్దిండని తెలిపారు. పెద్ద నోట్ల రద్దుతో అవినీతి, తీవ్రవాద నిర్మూలన అంటూ ఉపన్యాసాలు దంచి, నేడు నల్లధనాన్ని పెంచి, కార్పోరేట్ కనుసన్నుల్లో పాలన కొనసాగిస్తున్నాడని వారు ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. బడా పారిశ్రామికవేత్తల ముసుగులో ప్రజా సంపదను కొల్లగొడుతున్న వారికి మోడీ అండగా నిలుస్తున్నారని ఈ తొమ్మిది సంవత్సరాల్లో బిజెపి 13 లక్షల 86 వేల రూపాయలు పారిశ్రామిక వేత్తలకు రుణమాఫీ ప్రకటించి, కార్మికుల కనీస వేతనం అమలు చేయకపోవడం దుర్మార్గమనన్నారు .దేశ సంపద లో 40 శాతం సంపద ఒక్క శాతం మంది చేతిలో కేంద్రీకృతమై ఉందని ఆయన తెలిపారు. ప్రజలపై పన్నుల భారం, కార్పొరేట్లకు భారీ నజరాణాలు ప్రకటించి, కార్మిక, కర్షకులకు కన్నీళ్లు మిగిల్చిన మోడీని చరిత్ర క్షమించదని ఆయన హెచ్చరించారు. ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో భారత దేశ పరిస్థితి ఆకలిలో107, పర్యావరణంలో 180 స్థానంలో ఉండడానికి మోడీ ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను, వ్యవసాయ వ్యతిరేక మూడు నల్ల చట్టాలను మోడీ సర్కార్ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలకు నిధుల కోత విధిస్తూ, ప్రజల్ని సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తూ, మత భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని వారన్నారు. కార్మిక వర్గం ఐక్యంగా మోడీ కుట్రల్లి ఓడించాలని, 2024 నవంబర్ 26 న జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి.రాము, సిపిఎం జిల్లా కార్యదర్శి, వెంకట్రాం రెడ్డి, రైతులు కార్మికులు ప్రజలు మోడీ ఫాసిస్ట్ విధానానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గోపాల్,ఎం.సలీం,బోయిన్ పల్లి రాము, కిరణ్, అంజిలయ్యగౌడ్, బినరసింహ, ప్రశాంత్,బాలకృష్ణ, హాజీమలాంగ్, వెంకట్‌రెడ్డి, జోషి, కెంచనారాయణ, అంజి, నారాయణ, చెన్నప్ప, రామకృష్ణ,శివాజీ,మహ్మద్అలీ, భాస్కర్ ,నరహరి, తోపాటు రైతులు, కూలీలు, కార్మికులు పాల్గొన్నారు.